Reg. No. 1118. విడిపత్రిక 2 అణాలు.

ఆంధ్రపత్రిక

Founder : K. NAGESWARA RAO

Vol. 30. ANDHRA PATRIKA, MADRAS. Thursday, 11-11-1943 No. 186

315838

సెక్యూరిటీఖైదీల సౌకర్యాలు 'హితవాద' పత్రికపై ఉత్తర్వు

భారత శాసనసభలో ప్రశ్నోత్తరాలు

న్యూఢిల్లీ, నవంబరు 10.—

సెక్యూరిటీ ఖైదీల సౌకర్యములను గురించి భారతశాసన సభలో నేడు సభ్యులనేకులు ప్రశ్నలు కురిపించారు. జే. ఆర్. బ్లెయిర్ రాజీనామా గూర్చియు, హితవాదపత్రికపై గావింపబడిన ఉత్తరువును గూర్చియు నేడు భారత ఎసెంబ్లీలో శ్రీ గోవిందదేశ్‌ముఖ్‌గారి ప్రశ్న వేయగా హోంమెంబరు సూక్సువెల్‌గారు ఈ క్రింది విధముగా సమాధానము చెప్పిరి:—

బ్లెయిరుగారు ఐచ్ఛికముగా పనిమానుకొనిరి ప్రభుత్వోద్యోగుల ప్రవర్తనకు సంబంధించిన నిబంధనల నుల్లంఘించినందువల్ల ఆతనిచేత రాజీనామా నిప్పించలేదు 'మరియొక సీతయను రాజీనామా సెన్సారు చేయబడిన ఉత్తరము కథ' అను శీర్షికన ఆగస్టు 21 వ తేదీ హితవాద పత్రికలో ప్రచురింపబడినవ్యాసము సెన్సరు పంపినో హితవాదపత్రికాసంపాదకుని అడిగి కనగొనవలసిన దని మ॥ రా॥ ప్రభుత్వమువారిని కోరియుంటిమి వార్తాపరిశీలనకు సంబంధించిన నిబంధన లెట్లు పనిచేయుచున్నవో వెలిబుచ్చుట ఈ వ్యాసముయొక్క ఉద్దేశ్యమైయుండెను పైనికభద్రతకు మాత్రమే గాక, ప్రజాశాంతిరక్షణకుగూడ ఈవ్యాసమెవ్వరు పంపినో కనుగొనుట అవసరమయ్యెను తదనుసారముగా హితవాద పత్రికాసంపాదకుడు ఐచ్ఛికముగా ఈ సంగతి తెలుప నిరాకరించుచో 116 వ నిబంధనను ప్రయోగింపవలసినదని మ॥ రా॥ ప్రభుత్వమువారికి ఉత్తరువు గావించితిమి

భారతదేశ క్షామము

చాంగుకైశతి సానుభూతి

కలకత్తా, నవంబరు 11:—

చీనా అధ్యక్షుడు చాంగుకైషేకుగారి సతి చుంకింగులో యిటీలర యేర్పడిన ఇండియా కమిటీ సహాయ సంఘాధ్యక్షురాలి స్వీకరించెను. ఇండియా చీనాలకు అనోన్య వైజ్ఞానిక సంబంధం కలదు గనుక ఒకరికష్టం యింకొకరు తమదిగా భావించుచుందురనియు, తమచేతనైన సహాయమంతా చేయుటకు చీనాజాతి సిద్ధముగ నుందనియు ఆమె చెప్పినట్లు చీనాప్రచారణ శాఖవారు ప్రకటించిరి.

జనరల్ డీగాలే ఏకైక అధ్యక్షుడు

ఫ్రెంచి జాతీయవిముక్తి సంఘానికి

లండన్, నవంబర్ 11:—

ఫ్రెంచి జాతీయ విముక్తి సంఘానికి అధ్యక్షుడు ఇక జనరల్ డీగాల్ ఒక్కడేననీ, జీరో ఫ్రెంచి సర్వబలాధిపతిగా మాత్రం వుంటాడనీ అల్జీర్సు రేడియోలో ప్రకటించారు.

డీగాలుకు ముగ్గురు సలహాదారు లున్నారట. రాజకీయంగా ఆండ్రి ఫిలిప్, దేశీయాంతరంగికవ్యవహారాల విషయమై జనరల్ కౌట్రూ, వ్యవసాయం సందర్భమై గెనక్విల్ హితబోధకులట.

బ్రిటిషు మంత్రివర్గంలో మార్పులు

'స్వార్థమనేది మాకులేదు'

వలసరాజ్యపాలనపై హాలిఫాక్సు ప్రకటన

న్యూయార్కు, నవంబరు 10:—

అమెరికాలోని బ్రిటిషురాయబారి హాలిఫాక్సుప్రభువు ఇవాళ ఒక ప్రసంగంలో ఇల్లా మాట్లాడాడు:—

బ్రిటిషు సామ్రాజ్యాన్ని కొమన్వెల్తును గూర్చి విమర్శలు విన్నప్పుడల్లా ఇవి పాతకాలపుమాటలు గాని వర్తమానానికి సంబంధించినవి కావని నాకు అనిపిస్తూవుంటుంది. ఆనేరాణీ చచ్చిపోయింది. 8 వ జార్జి వృద్ధి చెందాడనీ మనకు తెలుసు. గతం గతమే. గత అర్ధశతాబ్దంనుంచి మా వలస వ్యవహారాల్లో రెండు ముఖ్యసూత్రాలు ముందు చెట్టుకున్నాం. మే మున్న చోట్లల్లా ఆ ప్రజలు ముందుకు రావటానికీ వాళ్ల శ్రేయానికీ ధర్మకర్తృత్వం పైన వేసుకొని అక్కడ వుంటున్నాం కాని మాకు ఇందులో స్వార్థమనేది లేదు. రెండవది స్వపరిపాలనలో పాలుగొనగపటం. ఇది అంతకన్నా కొంచెం తక్కువకాలంనుంచీ కావచ్చు. ఈ సందర్భాల్లో మేము సఫలులమైన సంఘటనలకన్న కొంచెం ఆలస్యమైన విషయాలే హెచ్చు ప్రచారంలోకి తీసుకు రాబడినవి.

మన్రో సిద్ధాంతాన్నిగూర్చి మాట్లాడుతూ ఇల్లాచెప్పారు:-బ్రిటిషు నౌకాదళమంటే నేను హెచ్చుగా చూస్తాను. ఆ నౌకాదళమే లేకుంటే యుద్ధం మొదట్లోనే దెబ్బతినేవాళ్లం.

రాజీనామా యివ్వాలి

ఎసెంబ్లీ వోటుపైన లండను అభిప్రాయం

లండను, నవంబరు 11:—

'భారతశాసనసభలో ప్రభుత్వం గాంచిన పరాజయానికి బదులుగ భారతప్రభుత్వ సభ్యులు రాజీనామానిచ్చి సభవారి విశ్వాసం కలిగిన జాతీయప్రభుత్వాన్ని నెలకొల్పటానికి దారి నివ్వాలి' అని లండనులోని రాజకీయవర్గాలవా రనుకుంటున్నారు.

భారతవిజయపరిస్థితి?

భారతదేశంలో జరిగే యుద్ధయత్నాలను గూర్చి ఉపన్యాసా లివ్వటానికి బ్రిటనుకు వచ్చే రాయబారవర్గాన్ని రాజకీయాలు మాట్లాడనివ్వకపోవచ్చు. భారతదేశపు నిజస్థితి ఏమిటో క్షామపరిస్థితులు ఎల్లా వున్నాయో తెలుసుకోవాలని బ్రిటిషుప్రజ కుతూహలపడటం సహజం.

ప్రజానాయకులను వదలాలి

ఇవాళటి 'డెయిలీ వర్కర్' ఇల్లా వ్రాస్తోంది:— భారతదేశానికి ఆహారపదార్థాలను త్వరగా పంపాలి. భారత ప్రజానాయకులను వదలిపెట్టాలి. క్షామనివారణకు వారి సహకారాన్ని తీసుకోవాలి. భారతదేశానికిస్వపరిపాలన నివ్వటానికిగాను రాయబారాలను ప్రారంభించాలి.

ఎమెరీకి ఉద్వాసన తప్పదు

లండను, నవంబరు 10:—

కొత్తపార్లమెంటు సమావేశం జరిగేముందు చర్చిలుమంత్రి తన పరిపాలక వర్గంలో మార్పులు చెయ్యడంతప్పదనీ, ఆ సందర్భంలో తన చెలికాడైన లియోపాల్డు ఎమెరీని భారతకార్యదర్శి పదవినుంచి తప్పించటం ఖాయమే నని విషయజ్ఞులు గట్టిగా నమ్ముతున్నారని గాయిటరు వ్యాఖ్యాత తెలియజేస్తున్నాడు.

"యుద్ధానంతరం అందరికీ తిండీ, పని, కొంపలు వుండేట్లు మా ప్రభుత్వం పూచీ పడుతుంది." అని మాన్‌చెస్టరు భవనం ప్రసంగంలో చర్చిల్ ప్రధాని చెప్పాడు. యుద్ధంలోనూ యుద్ధానంతరంగూడా చర్చిల్ దీన్ని విడిచిపెట్టడు. తన ప్రసంగంలో ఈ మాటలు రెండు మూడు సార్లు చర్చిలు తెచ్చాడు ఈ రెండానే పుచ్చుకొని పునర్నిర్మాణ కార్యక్రమాన్ని సాగిద్దామని ప్రస్తుత ప్రభుత్వం సంకల్పించిందని విషయజ్ఞులు అంటున్నారు. రాజకీయ పక్షాలన్నీగూడా యుద్ధానంతర నిర్మాణ కార్యక్రమాన్ని తమ తమ చెయ్యటంలో కుణిగిపోయాయి. జాతీయ సంకీర్ణ మంత్రివర్గపు ఆధ్వర్యాన తన చాతుర్వర్ణ ప్రణాళిక ఆచరణలోకి రావాలని చర్చిలు ఆతురపడుచున్నాడు. క్రొత్త పార్లమెంటుసమావేశం జరిగేపూర్వం యుద్ధానంతర కార్యక్రమం ఇదిమిత్థమని తేల్చి తన పరిపాలకవర్గంలో చర్చిలు మార్పులు చెయ్యటంమాత్రం స్పష్టం.

మార్పులు

యుద్ధరవాణాశాఖ పార్లమెంటరీ కార్యదర్శి సర్ ఆర్థర్ సాల్టర్ అమెరికానుంచి తిరిగి వస్తున్నాడు. ఈవిషయమై ప్రధానితో సంప్రదిస్తాడు. ఇతనికి మంత్రివర్గపు మార్పుల్లో ఒక వుద్యోగం యివ్వటం తప్పదనుకుంటున్నారు. కొన్నివిభాల సంఘ అభ్యున్నతికై పాటుపడే బీవరిడ్జిగారితో ఇతనికి సామ్య ముంది.

వర్చిలు చెలికాణ్ణి విడవగలడా?

పోయేమంత్రులలో తప్పకుండా భారతకార్యదర్శి ఎమెరీ వుంటా డనుకుంటున్నారు. 71 ఏండ్లు నిండిన వృద్ధు ఎమెరీ, తప్పుకొని ఇండియా ఆఫీసు వార్‌కాబినెట్ హోదాను తెప్పించే ఇంకో పిన్నవాడికి స్థాన మిస్తానంటే చర్చిల్ సవిచారంగా తన చెలికాణ్ణి వదలుకోక తప్పదు.

జాతిసమితికి ఇండియా ముడుపు

ఇంకా అందు తోందని కామన్సులో వ్రకటన

వెస్టమినిస్టర్, నవంబరు 10:—

జాతిసమితికి ఇంకా ముడుపు చెల్లించుకునే 45 దేశాల్లో ఇండియా ఒకటి అని కామన్సుసభలో ఒకప్రశ్నకు రిచర్డ్సు లాగారు సమాధానంగా చెప్పారు. బ్రిటను, దక్షిణాఫ్రికా, కెనడా, ఆస్ట్రేలియా, న్యూజిలాండు ముఖ్యమైన మిగతా 5 రాజ్యాలు!

విశాఖజిల్లా వికృతావస్థ

బాధితుల సహాయానికై విజ్ఞప్తి

నాపడా, నవంబరు 8:—

డాక్టరు ప్రకాశచంద్రశతపథిగారు ఈ క్రింది విజ్ఞప్తి గావించుచున్నారు:—

పర్లాకిమిడి ప్రధానమంత్రిగారు తనకు మాలిన ధర్మంచేసి ఒరిస్సా ఆహారపదార్థాలు బెంగాలుకు ఎగుమతిచేయుటచే ఒరిస్సా క్షామప్రాంతమైనది. పుష్కలంగా ఆహారపదార్థాలతో తులతూగవలసిన ఒరిస్సా ప్రజలు అన్నాన్ని చూడ్డానికి మొగం వాచారు. దాంతో వారు ప్రక్కనే ఉన్న విశాఖజిల్లాకు దినమునకు అయిదువందలమంది చొప్పున వచ్చి-బియ్యాన్ని, చోళ్లనూ పట్టుకపోయారు. ఇవన్నీ రైలుద్వారానే జరిగినవి. దీన్ని ఎవరూ ఆటంకపరచలేదు. దాంతో విశాఖజిల్లా యావత్తూకూడ క్షామానికి గురిఅయింది. ఇంతలో మహాప్రళయంగా యీ గాలివాన ఏలెంచినది. విశాఖజిల్లాను, వికృతంగా చేసివేసింది. ఇళ్లన్నిటినీ నేలమట్టం చేసింది పెంకులు పటాపంచలైపోయినవి. టిన్నులు ఎగిరిపోయినవి. వేరుశెనగపంటంతా గంగలో కల్పింది. వరిచేనంతా దగ్ధమైపోయింది. నాపడా లోలక్షరూపాయల ఉప్పంతా కరిగిపోయి మళ్లల్లో ప్రవహించి మరో రెండుసంవత్సరాలకైనా పంట పండకుండాచేసింది. నేడు నాపడాలో పదివేలమంది లెక్కలిలో యిరువదివేలమంది ఆముదాలవల్లలో యిరువదివేలమంది నిలుచుందుకైనా ఆస్కారంలేదు. ఉండటానికి యిల్లులేక కట్టుకుందుకు బట్టలులేక తినడానికి తిండిలేక తిరుగుతున్నారు. యిట్టి ఘోరాతిఘోరదుర్భరఅవస్థలను పొందుచున్న విశాఖజిల్లాప్రజలకు సహాయం చేయాల్సిందని కోరుచున్నాను. ఏమాత్రం పంపినా-సరే- కొందరి ప్రాణాలు నిలుస్తవి. కానతోటిఆంధ్రలోకమంతా-యీ మా విశాఖజిల్లా పీడితప్రజానీకానికి సంపూర్ణసహకారం చేసి సహాయపడ యిదే నాప్రార్థన. డబ్బు, బట్టలు సర్వం—కాప్రేడ్-పి. నారాయణరావు, రిలీఫ్‌కమిటీ కార్యదర్శి, నాపడాకు పంపవేడుచున్నాను.

విశాఖపట్నం తుపాను

చీపురు పల్లిలో 5 చావులు

మదరాసు, నవంబరు 11:—

శ్రీకాకుళంప్రాంతాల అక్టోబరు 81 వ తేదీన తుపానునష్టం గూర్చి ప్రభుత్వంవారికి స్థానికోద్యోగులనుండి రిపోర్టులు వచ్చినవి. చీపురుపల్లిలో 5 గురు మనుష్యులు 100 పశువులు 500 గొర్రెలు చనిపోయినట్లు, తాశీల్దారు రిపోర్టులవల్ల తెలియవచ్చెను. పొందూరు రైల్వే స్టేషనుమాస్టరు స్టేషను నుండి యింటికి పోతూవుండగా తుపానులో చిక్కుకొని పడి గాయపడి ఆస్పత్రిలో చికిత్స నొందుచున్నాడు.

కళింగపట్నంలో సముద్రం కెరటాలు పొంగి వూరులోనికి కొంతదూరం వరద వచ్చి నష్టం కలుగజేసినట్లు తెలియవచ్చెను. చీపురుపల్లిలో రైల్వేస్టేషను, తాలూకా ఆఫీసు,ఆస్పత్రి యిండ్లకప్పులు యెగిరిపోయినవి. పొందూరులో పైవేటు యిండ్లు చాల వరకు నష్టమయినవి. నూనెమరలు అన్నీ చెడినవి. నేతగాండ్రమగ్గాలు పనిముట్లు చాలా పోయినవి.

శ్రీకాకుళంనందు ఉదయం చిన్నజల్లుతో ప్రారంభమై మధ్యాహ్నంసరికి పెనుగాలి పడమరనుండి వచ్చి వాన విజృంభించి 8 గంటలవరకుండెననియు అప్పటికే చాలచెట్లు యిండ్లకప్పులు ఎగిరిపోయినదనియు, ఒక్క పావుగంటనిలచి, మరల దక్షిణంనుండి పెద్దగాలి వచ్చినదని సబుకలక్టరుగారు తెలిపిరి. ఒక్క పెంకుటిల్లుగాని గడ్డిల్లుగాని చెడకుండా మిగలలేదని వారు తెలిపిరి. ప్రభుత్వ భవనాలుకూడ చెడినవి. సత్రం కూలుటచే గురు చనిపోయిరి. బియ్యంమరలన్ని చెడినవి ఒక్కటి మాత్రం పనిచేయు చున్నవి.

మిగిలిన ప్రభుత్వ భవనాలలోను హైస్కూలులోను ప్రజలకు బసయిచ్చి, రెండు పంటశాల లేర్పరచి అధికారులు, అధికారేతరులు భోజనాలు పెట్టించిరి. రేపనింగు తాత్కాలికంగా అమలు జరుపబడినది. విజయనగరంనుండి 14 వాగనులబియ్యం తెప్పించేయేర్పాటులు చేసిరి.

డినీపరు వంపులోని జర్మను సేనలకు చక్రబంధము

బాల్టికువైపునకు సోవియటు కొత్త విజృంభణ

స్టాకుహోం, నవంబరు 10 —

దక్షిణరంగంలో కీవునగరమునుండి పురోగమనం సాగిస్తువున్న సోవియటుసేనలకు నీపరునది లోవంపులో చిక్కుకొనియున్న జర్మనిసేనలకు అతిఘోరమగు సంగ్రామం జరుగుచుండగా, సోవియటుసేనలు బాల్టికువైపునకు కొత్తదాడి ప్రారంభించినవి లటావియా సరిహద్దులకు 80 మైళ్లదూరమున నున్న నెవెలునగరమునుండి ఈ విజృంభణ ప్రారంభింపబడినది.

నెవెల్సుకుండి పశ్చిమముగను, వాయవ్యముగను సోవియటు సేనలు ముందుకు నడుచుచున్నవి. ఈ ప్రాంతంలో ఉభయసేనలకు జరుగుచున్న పోరాటం దక్షిణరంగంలో జరుగుచున్న పోరాటంకంటె ఎన్నో రెట్లు ఘోరంగ వుందని స్టాకుహోం రేడియోవార్తలు తెలుపుచున్నవి. భయంకరమగు మంటలను వ్యాపింపజేయు గంధకపు ప్రేలుడుగుండ్లను రష్యను లుపయోగించుచున్నారని వార్తలు వచ్చినవి.

దక్షిణ రంగం

రష్యనులు కీవునగరాన్ని కేంద్రంగ ఏర్పాటు చేసికొని పురోగమనం సాగిస్తున్నారు. కీవునుండి వాయవ్యంగ పురోగమనం సాగిస్తున్న తెనరలు వాటుటినుసేనలు క్రోరస్టను అను రైల్వేజంక్షనుకు 15 మైళ్లదూరములో నున్నవి. పోలాండు పాతసరిహద్దులకు పోవు రైల్వే మార్గములో కోరస్టెను ప్రధానమగు రైల్వేజంక్షను. మరికొంత రష్యనుసేన నైరుతిదిక్కుగ పురోగమనం సాగిస్తూ కీవునుండి 50 మైళ్లు ముందుకు నడచినవి. ఈ సేనలు చెరిడిచెవు అను నగరమునకు 20 మైళ్ల దూరములో నున్నవి. కీవుకు సరాసరి దక్షిణంగ పురోగమనం సాగిస్తున్న రష్యను సేనలు బైలయ రైల్వేజంక్షను చేరుకొనుచున్నవి.

జర్మనుసేనలకు విపత్తు

ఈ విధంగ నూరుమైళ్ల ముఖమున వలయాకారంగ రష్యాసేనలు ముందుకునడచుచున్నవి. 600 చదరపుమైళ్ల విస్తీర్ణమైన నీపరువంపులోనున్న జర్మనుసేనలకు చక్రబంధమేర్పడు స్థితి కలిగినది. వర్షములు నిలిచిపోవుటచేత రష్యనులు యెట్టి ఆటంకము లేక ప్రవాహంవలె ముందుకుచొచ్చుకొని పోవుచున్నారు. ఏదో ఒక ప్రదేశమున తనరక్షణల నేర్పరచుకొని శత్రు పురోగమనాన్ని ప్రతిఘటింపవలె నని జర్మనులు ద్దేశించుచున్నారు. కాని రష్యనుసేనల విజృంభణ అప్రతిహతముగ సాగుచుండుటచే జర్మనులకు వ్యవధియే చిక్కుటలేదు.

రష్యను విజయాలు

మాస్కో, నవంబరు 10:—

నిన్నటిదినం రష్యనుసేనలు ఇవానుకోవో గ్రిజెత్రిన్ కినగరాలను మరి 60 జనావాసములను స్వాధీన పరచుకొనినట్లు అధికారప్రకటన గావింపబడినది.

క్రిమియా

క్రిమియాలో రష్యాసేనలు కర్చివనగరం సమీపిస్తున్నవనియు రష్యను ఫిరంగులనుండి నగరముపై నిరంతరము గుండ్లవర్షం కురిపింపబడుచున్నదనియు వార్తలు వచ్చినవి.

జర్మనుయుద్ధతంత్రంలో లోపము

రానురాను నాజీలయుద్ధతంత్రం అసమగ్రంగాను లోపభూయిష్ఠంగాను వున్నట్లు తలపడానికి ఎన్నో నిదర్శనాలు కనుపడుచున్నవి యుద్ధగతిని త్వరితగి శత్రుబలం అధికంగా వున్న ప్రాంతమునుండి సేనలను సంహరించుకొను దూరదృష్టి నాజీసేనానులవద్ద కనుపడుటలేదు ఈ కారణంవల్ల జర్మను సైన్యానికి అత్యధిక మగు జననష్టం కలుగుచున్నది ఆంతేకాకుండ తిరోగమనం సందర్భమున అనుసరింపవలసిన ముఖ్య సూత్రాలను కూడ జర్మనులు గమనించుటలేదు నీపరు నదివంపులో చిక్కుకొనియున్న జర్మను సేనలకు ఏవైపున రక్షణగాని సప్లయిమార్గములు గాని లేవు తుదివరకు పోరాడి మరణించుట తప్ప ఈవలయమునందున్న నాజీ సేనలకు గత్యంతరము లేదు దీనిని బట్టి జర్మనుల యుద్ధతంత్ర లోపం నానాటికి క్షీణదశకు వచ్చుచున్నదనియు ఈశీతకాలం అనంతరం మరల విజృంభణసాగించుటకు వారికి అవకాశమే యుండదనియు మాస్కో అధికారులు అభిప్రాయపడుచున్నారు

బెసరేబియా రష్యాకు దత్తం?

రుమేనియా ఉద్యోగుల ఆందోళన

స్టాక్‌హోం, నవంబరు 10:—

రష్యను పురోగమనంవల్ల బుఖారెస్టులోని ప్రభుత్వోద్యోగులు యావన్మంది రాజధానినగరం వదలిపెట్టి బెస్సారుకు ప్రయాణం కట్టడానికి సిద్ధంగా వున్నారని బుడాపెస్టు, బెర్లిన్ విలేఖరులు తెలుపుతున్నారు. బెసరేబియా యావత్తూ రష్యాకు వదిలివెయ్యటానికి రుమేనియా వారు సంసిద్ధంగా వున్నారట. రుమేనియాలో వున్న జర్మనుసోల్జరులపైన దౌర్జన్యం రానురాను అధికమవుతున్నది.

లోకోద్ధరణ సంధిపత్రం

ప్రసిడెంటు రూజ్‌వెల్టు వివరణ

వాషింగుటన్, నవంబరు 10 —

ఇటీవల 44 జాతీయ ప్రతినిధులు కలిసి అంగీకరించిన ప్రపంచపునరుద్ధరణ ఒడంబడిక తాత్పర్యాన్ని ప్రెసిడెంటు రూజ్‌వెల్టు ఈ విధంగా వివరించాడు

"శత్రువుడితో దేశాలు స్వతంత్ర దేశంగా ప్రకటించబడిన తక్షణం ఆదేశానికి ఆహారం, వస్త్రం, వైద్యసహాయం కల్పించడానికి ఏర్పాటులు జరుగుతవి బాధితప్రజలకు ఆశ్రయాలు కల్పనకాగలవు ప్రజల ఆరోగ్యం కాపాడడానికిప్రయత్నం జరుగుతుంది. రాజకీయనిర్బంధితులకు ప్రవాసంలోవున్నవారికి నిర్నిబంధంగా స్వేచ్ఛ లభ్యమవుతుంది వ్యావసాయిక, పారిశ్రామిక ఉత్పత్తిని తదితర ముఖ్యమైన పనులను యథాప్రకారం సాగించే ఏర్పాటులు జరుగుతవి

"ఈ పనులన్నిటినీ మిత్రరాజ్య ప్రపంచపునరుద్ధరణ పరిపాలకవర్గం చేయిస్తుంది"

జనపనార పరిశ్రమలో బ్రిటన్,ఇండియాలపోటీ

ఇండియామంత్రివెఖరి

లండను, నవంబరు 10.—

డండీ (ఇంగ్లండు) జనపనార పరిశ్రమకు భారతదేశపు జనపనారపరిశ్రమ పోటీగా వస్తున్నదని ఇండియామంత్రికి బ్రిటిషువ్యాపారులు చెప్పుకున్నారు

కాని, ఆ విషయంలో తాను కల్పించుకోవడం భావ్యంకాదని అంటూ ఎమెరీ ఆ వ్యాపారుల సంఘానికి ఒకలేఖ వ్రాశాడు

తాను జోక్యం పెట్టుకుంటే, భారతకార్మిక శ్రేయోభిలాషుల కార్యసాధన దుర్భటమవుతుందని కూడా ఎమెరీ ఆసంఘం వారికి తెలియజేశాడు

ఫిలిపైన్సు దీవులలో శత్రుపక్ష ప్రభుత్వం

దానికి స్పెయిన్ సందేశం:

మిత్రరాజ్యాల క్రోధం

లండన్, నవంబరు 10 —

ఫిలిపైన్సు దీవులలో ఏర్పడిన శత్రుపక్ష ప్రభుత్వాన్ని గుర్తిస్తూ, స్పెయిన్ పంపిన అభినందనసందేశం విషయమై అమెరికా ప్రభుత్వం తీవ్రంగా ఆలోచన చేస్తున్నట్లు కామన్సుసభలో మంత్రి రిచర్డ్ లా తెలియచేశాడు.

బ్రిటిషుప్రభుత్వం అమెరికాతో ఇందు విషయమై సంప్రదింపులు సాగిస్తున్నదనీ, అమెరికా అభీష్టానికి వీలైనంతే అనుకూలంగా ప్రవర్తించవలెనని బ్రిటిషుప్రభుత్వ సంకల్పమనీకూడా రిచర్డులా ప్రకటించాడు

(4 వ పేజీ చూడుడు)

Rs 13/- only.
Pure Benares Silk Sarees Latest designs, charming colours real zari work (5½ yds x 44")
Balkrishna Seth & Bros,
Silk Emporium, Benares

వేలం అమ్మకము

నెల్లూరు రంగనాయకులుపేట, గోరం పేఠ, 6-వ వార్డులో, నెం 86 (ప్రాత నెం 52) గల మేడ, స్థలము యేలంలో అమ్మబడును విస్తీర్ణము 26 అంకణాలు ది 1943 సం నవంబరు 14-వ తేదీ ఆదివారం ఉదయం గం 10 లకు, గ్యాలీ అండ్ కో, గవర్నమెంటు ఆక్షనర్లు, మౌంటురోడ్డు, మద్రాసువారిచే యేలము జరుపబడును మా ప్రతినిధి యీ నెల 11-వ తేదీ గురువారం నుంచి, సదరు ఆవరణలో మకాం చేయుదురు కైటిల్ పెట్లువారి వద్ద పరిశీలించుకొనవచ్చును

నోటీసులు

మద్రాసు స్మాల్‌కాజ్ కోర్టు

సూటు నెం. 3957 ఆఫ్ 1943

వాదులు —వి ఎస్ ఎం వీరాస్వామిచెట్టి & కో
ప్రతివాది —ఎండ్రపాటి వెంకటనుబ్బయ్య

ఇందుమూలముగా తెలియజేయున దేమనగా, ఆడ్వాన్సు, కంట్రాక్టుకు విరుద్ధంగా ప్రవర్తించినందున సట్టము వగైరా బాపతు రూ 330/- లు వసూలుచేయుటకు వేసిన పైదావా ది 16-11-43 తేదీ ఉదయం 11 గంటలకు మూడవజడ్జిగారి సమక్షమున పరిష్కారమునకు వాయిదా వేయబడినది

కె. జి. రామస్వామిఅయ్యంగారు,
వాదుల తరఫు అడ్వకేటు.

ఎం. అండ్ ఎస్. ఎం. రైల్వే కంపెనీ, లిమిటెడ్.

మద్రాసు నుంచి గుమ్మిడిపూండి వరకు ప్రయాణము చేయుమన్న నెం 65 లోకల్ 1948 సం॥ నవంబరు 18-వ తేది లగాయతు యీ దిగువ రిపైజ్జు టైమింగుల ప్రకారం నడచును.

	నం ని
మద్రాసు సెంట్రల్	17-24 బయలు
చేసిన్ బ్రిడ్జి	17-31 చేరుట
కొరుకుపేట	17-35 ,,
తండియార్ పేట	17-39 ,,
తిరువత్తియూర్	17 46 ,,
ఎన్నూరు	17-57 ,,
అత్తిపట్టు	18-06 ,,
మీంజూరు	18-13 ,,
అనుప్పంబట్టు	18-19 ,,
పొన్నేరి	18-25 చేరుట 18-35 బయలు
కవరైపేట	18-45 ,,
గుమ్మిడిపూండి	19-00 చేరుట

ధాతుపుష్టి తగ్గినవారికి, రక్తము క్షీణించిన వారికి, నిస్సత్తువగ నున్నవారికి బలము, ఆరోగ్యము, సుఖము కలుగుటకు బైనిన్ అమారా అత్యావసరము మరియు జ్వరానంతరము బైనిన్ అమారా బలవర్ధకౌషధముగ పనిచేసి, సంపూర్ణ ఆరోగ్యమును చేకూర్చును

తయారు చేయువారు

ఆలెన్ అండ్ హాన్‌బరీస్ లిమిటెడ్
(ఇంగ్లండులో ఇన్‌కార్పొరేటు కాబడినది)

క్లైవ్ బిల్డింగ్సు, కలకత్తా



నీరసమునకు, బైనిన్ అమారా

ఘనసారచందిని

ఎరుపు, పసిమి, తెలుపుగల కళలు, మూత్రపు మంట, స్త్రీల కనుమవ్యాధులకు వజ్రాయుధం అనుపానమునకు చందిని అత్తరు పహా శెట్లు రు 2-1-0 పోస్టేజి రు 0-9-0

పి శి ఏ అండు కంపెనీ,
ఆయుర్వేదపమాజం, పెరిదేపి, నెల్లూరుజిల్లా

గంటలపంచాంగం

స్వభాను నం॥ కార్తీక శు॥ పూర్ణిమ 1943 నం॥ నవంబరు 12 శుక్రవారం

శు॥ పూ ఉ 7-33 పాడ్యమి తె 6 52 భర ఉ 9-45 వర్జ్యం రా 9-56 ల 11-33వ. బు॥ ద్వితీయ నవంబరు 13 శనివారం

శు॥ ద్వి తె 6-56 కృత్తి ఉ 10-0 వర్జ్యం రా 2-29 ల 4-8 వ.

ఆంధ్రపత్రిక

స్వభాను సం॥ కార్తిక శు॥ చతుర్దశి
గురువారము

సంగ్రామము - శాంతి

ప్రపంచము నంతను కల్లోల రచిన ఐరోపా మహాసంగ్రామము ముగిసి నేటికి ఇరువదియైదు వత్సరములైనది. నాల్గువత్సరముల కాల మానాడు హోరాహోరి విజయకాంక్షతో పోరాడిన ఉభయ వర్గములును 1918 సంవత్సరమున నీ నాడు మధ్యాహ్నం 11 గంటలకు యుద్ధవిరామమున కంగీకరించి, ఖడ్గములక్రింద ధింపినవి. నిరపరాధులగు లక్షలకొలది ప్రజల ప్రాణముల బలిగొనిన ఆ మారణ హోమము ముగిసి ప్రపంచమున మరల శాంతి నెలకొనినందులకు ప్రపంచమంతయు కృతజ్ఞతాపూర్వకముగ నీసంగ్రామ విరామోత్సవములతో సంస్మరించు చున్నది. నాటి ప్రథమ ప్రపంచ మహాసంగ్రామముచే గల్గిన గాయముల నుండియు సంక్షోభమునుండియు ఇంకను కోలుకొనకపూర్వమే, అంతకంటెను దారుణ మగు మరియొక మహాసంగ్రామమునకు ప్రపంచము గురి యగుట, మానవ జాతియొక్క దౌర్భాగ్య మనక తప్పదు.

రెండవ ప్రపంచ మహాసంగ్రామ మారంభమై నాల్గువత్సరములు ముగిసి అయిదవ వత్సరము జరుగుచున్నది. బ్రిటను అమెరికా లీ సంగ్రామమున గోల్పోయిన సైనికుల సంఖ్య స్వల్పమే యైనను, అక్షరాజ్యములును రష్యాయును గోల్పోయిన సైనికుల సంఖ్య అపారముగ నుండు ననుటకు సందియము లేదు. అయినను, మొన్న ఇంగ్లాండులో చర్చిలును, జర్మనీయందు హిట్లరును గావించిన ప్రసంగముల గాంచినచో, దారుణతరములగు సంగ్రామ ఘట్టము లింకను ముందే యున్న వని స్పష్ట మగును. దైవసంఘటన వలన తలవని తలంపుగా నేదైన సంభవించిననే దప్ప, ఈ లోపుగ సంగ్రామము ముగియు ననకాశము లేద ని యు పోరాటములు ముమ్మరమగునని యు 1944 సంవత్సరమున చర్చిలు వెల్లడించెను. ఇటలీలో ముసులోనీవలె, జర్మనీయందు హిట్లరువైగూడ తిరుగబాటు సంభవించుటయే చర్చిలుద్దేశించిన దైవ సంఘటన యని తలంచుట తప్పు గాదు. గత మహాసంగ్రామమున గూడ జర్మనీ ఆకస్మికముగ కూలిపోవుటకు, ప్రజలలో సంభవించిన తిరుగుబాటే కారణము. జర్మనీయం దట్టి సంఘటన సిద్ధించుట అసంభవ మని చెప్పుటకు వీలులేదు. రష్యా రంగమున పరాజయములును, జర్మను పట్టణములపై మిత్ర విమానదాడులును జర్మనుప్రజలలో నమితమగు దిగులు కల్గించు చున్నవి. అయినను దీనిపై మిత్రరాజ్యములు తమ విజయసౌధముల నిర్మించుకొనుటకంటె అనేక మండడు. హిట్లరు మొదటి నుండియు ప్రజలం దట్టి తిరుగుబాటులు సంభవింపకుండ జేసుకొను విషయమున చాల జాగ్రత్తతో వ్యవహరించు చుండెను. ఇందుకుగాను ఒకవైపున గెస్టపో దళములను, మరియొకవైపున ప్రచారశాఖను పూర్తిగ వినియోగించుటకు నాజీ నాయకు లేమాత్రము సంశయింపరు. ఇదిగాక మిత్రదండయాత్రల ప్రతిఘటించుటకు హిట్లరున కింకను నాల్గువందల డివిజనుల సైన్యము గలదు. అందుచే, రానున్న పోరాటములు మిత్రరాజ్యములకంత సులభముగ నుండునని గాని, ఎక్కువ త్యాగము లొనర్చ సక్కరలేదని తలంచుటకంటె అవివేక ముండదు. ఇతరుల విషయ మెటులున్నన చర్చిలు ప్రధానిమాత్ర మట్టిభ్రమల కెన్నడును గురికాలేదు.

కాని ఈసందర్భమున 'ఈమహా సంగ్రామము మానవజాతి నెక్కడకు గొనిపోవుచున్న" దను ప్రశ్న, నేటి యుద్ధవిరామోత్సవముల సందర్భమున ప్రతివారికిని గల్గుట సహజము. విల్సను మహాశయుడు, అమెరికాను గత మహాసంగ్రామమున దింపుటకు పూర్వము "విజయరహితమగు సంధియే" తమ లక్ష్యమనియు, ఒకరు జయించి మరియొకరు పరాజయ మొందిరనినచో, పరాజితు లాపరాభవమును తుడిచివేసుకొనుటకు ప్రయత్నింతు రనియు శాంతసంగ్రామములకంటె అంకురార్పణ యగు ననియు, భావించెను. సంగ్రామకారణములు తొలగించుటకు ప్రతిజాతికిని స్వాతంత్ర్య ప్రతిపత్తి నొసగవలె నని దెలిపియుండెను. శాంతి సంధి సమయమున ఉదారమగు నీయాశయము స్మరించినవారే యున్నట్లు గన్పించదు. ఆనాటి సంధి యొడంబడికయే నేటి మహాసంగ్రామమునకు కారణమని అంగీకరింపనివారుండరు. అందుచే, నేటి మహాసంగ్రామానంతర ప్రపంచ పునర్నిర్మాణమున గురించియు శాంతిని గురించియు పలువురు ప్రశ్నించుచుండుటయు దనహజ మెద్దియును లేదు ఈ సందర్భమున చర్చిలు ప్రధాన సంగము లంత ఆశావహములు లేవని చెప్పకతప్పదు. ఏమైనను సరే బ్రిటను మాత్రము తన సామ్రాజ్యమును వదలుకొనదట. ఈ విషయమున గత సంవత్సరమున తాను గావించినప్రకటనను చర్చిలుప్రభృతు మొన్న మరల ధృవపరచెను.

చర్చిలు వలెనే ఫ్రెంచి నాయకులును, డచ్చిప్రభుత్వమును గూడ తమ తమ సామ్రాజ్యముల వదలుకొనమని ఇదివరకే తమ నిశ్చయమును వెల్లడించిరి. ప్రపంచమున దాదాపు సగభాగము విస్తీర్ణము గల అసంఖ్యాకములగు జాతుల ప్రజలీ మూడు దేశముల ఆధిపత్యమున నుండిరి. ప్రపంచమున కొన్ని దేశము లిట్లు సామ్రాజ్యముల నిర్మించుకొనుచున్నంతవర కితర జాతులకుగూడ అట్టి సామ్రాజ్యాశలు జనించుట సహజము. దానితో సంగ్రామములు ప్రారంభమగును. కనుక పాలితజాతులు దాస్యశృంఖలములనుండి విముక్తినంది స్వాతంత్ర్యము ననుభవించు చుండు నంతవర కీప్రపంచమునసంగ్రామము లంతరింపవు. శాంతి, ధర్మములకు భద్రతయుండదు. మిత్రమండలి పక్షమున పోరాడుచున్న మిత్రజాతులకుగూడ ఉత్సాహముండదు. రూజ్వెల్టు, చర్చిలు గలసి గావించిన అట్లాంటికు ప్రకటనయందు ప్రపంచమునకు గల విశ్వాస మంతరించును. కనుక, మిత్రరాజ్య ప్రభుత్వము లచిరకాలమునకే సమావేశమై, ప్రస్తుత పాలితదేశముల సందర్భమున తామవలంబించు వైఖరిని స్పష్టముగ ప్రకటింపవలసియున్నది.

రోంవైపు మిత్రసేనల పురోగమనం

తీవ్రప్రతిఘటనకు జర్మనుల సన్నాహాలు

ఆల్జీయర్సు, నవంబరు 11:—

రోంవైపునకు పురోగమనం సాగిస్తున్న మిత్రసేనలను ప్రతిఘటించుటకు జర్మనులు పట్టుదలతో గొప్పసన్నాహాలను గావించుచున్నారు. కోస్తాప్రాంతమంతా బురదతో నిండిన ప్రాంతమగుటచే ఈ దారిని పురోగమనం సాగించుట అసంభవమని తలచ కాసినోమీదుగ 8 మైళ్ల ముఖమున రోమువైపు పురోగమనం సాగింప మిత్రసేన లుద్దేశించుచున్నవి. ఇది పర్వతప్రాంతం. జర్మనులు ప్రతి పర్వతాగ్రమందు ఫిరంగులనుంచి దారినిండుగ నేలగనుల నాటి, రోడ్లను ధ్వంసమొనర్చి మిత్రసేనల పురోగమనాన్ని ఆటంకపరచుచున్నారు.

అంతేకాకుండ వర్షములు ప్రారంభమగుటచే పల్లయిల విషయమైకూడ మిత్రసేనలకు ఇబ్బందులు ఏర్పడినవి. ఈ ప్రాంతంలో పట్టువడిన శత్రుఖైదీలవద్దనున్న డాకుమెంటులు చూడగ 8 వారముల పర్యంతం ఈపర్వత ప్రాంతాలలో మిత్రసేనల పురోగమనాన్ని ఆటంకపరుచుటయని నాజీల సంకల్పమైనట్లు విదితమగుచున్నది.

మిత్రసేనల విజయాలు

బ్రిటిషు అష్టమసైన్యం కరోలియార్డి, బోరినోడిసంగ్రో, సాన్‌గియోవాన నగరాలను స్వాధీనపరచుకొనినట్లు ప్రకటింపబడినది.

విమాన దాడులు

ఇటలీలో ఫిరంగిసుండ్లు తయారుచేయు జర్మను ఫాక్టరీజన్న విల్లారు పెరోవిట్యాను నగరాలపై అమెరికా విమానాలు దాడి పలిపి బాంబులు వేసినవారనియు ఫాక్టరీలకు అధికమగు నష్టం కలిగినదనియు ప్రకటింపబడినది.

మాస్కోలో మర్యాదలు చక్కగా జరిగినవట

అమెరికారాగానే కార్డెల్‌హల్ ప్రకటన

వాషింగటన్, నవంబరు 10:—

ఇక్కడి విమానాశ్రయంవద్ద దిగగానే, మాస్కోనుండి తిరిగివచ్చిన అమెరికా విదేశాంగమంత్రి కార్డెల్‌హల్ తన మాస్కో అనుభవాలను ఈ విధంగా వివరించాడు.

"మాకు మాస్కోలో రెండువారాలూ చాలగొప్పగా మర్యాదలు జరిగినవి. అందరం ఒకటేనని భావించి సమస్యలు చర్చించాము. పరస్పరం నమ్మకం బాగా కలిగింది. అక్షరాజ్యాల నిర్మూలనం శీఘ్రగతిని జరుగవలెనని మాస్కోనిర్ణయం. యుద్ధానంతరం ప్రపంచశాంతిరక్షణకు కృషి జరగవలెనని నిశ్చయించుకున్నాము. అందుచేత శాంతిని కాంక్షించేదేశము లన్నిటికి మాస్కోనిర్ణయం అతిముఖ్యమైనది. ఆయాదేశాలు ఈ అవకాశాన్ని జారవిడువవని ఆశిస్తున్నాను."

కార్డెల్‌హల్ అమెరికా చేరాడు

వాషింగటన్, నవంబరు 10:—

మాస్కోనుండి తిరిగివచ్చిన అమెరికా విదేశాంగమంత్రి కార్డెల్‌హల్ బుధవారం నాడు ఇక్కడి విమానాశ్రయంలో దిగినాడు. ప్రెసిడెంట్ రూజ్‌వెల్టు ఆశ్రయంవద్ద ఆయనను కలుసుకున్నాడు.

ఇంగ్లండులో ఈడెన్ ఆగమనం

లండన్, నవంబరు 10:—

ఈ వేళ సాయంత్రం బ్రిటిషు విదేశాంగమంత్రి ఆంథోని ఈడెన్ మాస్కోనుండి తిరిగివచ్చి ఇంగ్లండు చేరుకున్నాడు. పాడింగ్టన్ స్టేషన్‌లో దిగగానే, బ్రిటనులోని రష్యా రాయబారి ఫికోడోర్ గుసెవ్ వచ్చి ఆయనను కలుసుకున్నాడు.

మాస్కో సమావేశాన్ని గుర్తించి త్వరలో కామన్సుసభలో ఈడెన్ మాట్లాడుతాడట. టర్కీ విదేశాంగమంత్రి కెయిరోలో తను పాల్గొంటిన చర్చల సంగతికూడా అప్పుడే ఆయన తెలియజేస్తాడట.

ఇప్పుడు మాత్రం ఆ విషయాలపై ఏమీ చెప్పడానికి ఆయన యిష్టపడలేదు.

యుద్ధవిరామపు టొడంబడికకు అమలు

ఆల్జీయర్సు, నవంబరు 10:—

ఇటలీతో మిత్రమండలివారు గావించుకొనిన యుద్ధవిరామ ఒడంబడికను అమలుపరుపుటకును, జర్మనీతో యుద్ధము సాగించుటకు అనుకూలమగు విధమున ఇటలీ ఆర్థిక జనమును వినియోగించుటకును మిత్రరాజ్యాల ప్రతినిధులతో ఒక కమిషను స్థాపింపబడినదనియు ఈ కమిషనువారు నేడు తమ పనులలో ప్రవేశించిరనియు జెనరలు ఈసెనహోవరుగా కొక ప్రకటన గావించిరి.

ఆహార సమస్యపై చర్చ

నాల్గు పక్షాలకు ఒడంబడిక

రాయల్ కమిషనుకు కాంగ్రెసు సభ్యుల తీవ్ర ప్రాతికూల్యం

న్యూఢిల్లీ, నవంబరు 10:—

సెంట్రల్ అసెంబ్లీలో ఆహార సభ్యుని ప్రతిపాదనకు ఈ క్రింద ఉదాహరించబడిన సవరణను ప్రతిపాదించటానికి ఐరోపీయపక్షం, ముస్లింలీగు, స్వతంత్రపక్షం, నేషనలిస్టు పార్టీలవారు ఒప్పందమయ్యారని లాబీముచ్చటలవల్ల తెలుస్తోంది.

సవరణతో ఏ విధమైన సంబంధం పెట్టుకోరాదని కాంగ్రెసుసభ్యులు, ఒక రిద్దరు నేషనలిస్టు పార్టీ సభ్యులు తీర్మానించుకున్నారు. రాయల్ కమిషను నియామకానికి కాంగ్రెసుసభ్యులు తీవ్రమైన ప్రాతికూల్యాన్ని చూపుతున్నారు. స్థాయిసంఘాల ఎన్నికలలోగూడా వీరు పాల్గొనబోవటం లేదు.

సవరణ తీరు

నాల్గుపక్షాలవారికి అంగీకృతమైన సవరణ పాఠం:—

బెంగాల్‌లోవున్న దుర్భరస్థితికి ఈ అసెంబ్లీవారు తీవ్రమైన ఆదుర్దాను వెలిబుచ్చుచూ, గవర్నరుజనరల్, మంత్రివర్గముతో సంప్రదించి ఇప్పటికన్న తీవ్రమైనట్టియు, ప్రయోజనకరమైనట్టి కొమనివారణనర్హమైకొనవలసినదని కోరుచున్నారు. దేశములో ఇటువంటి దుస్థితికి గురి అయిన ప్రాంతములకుగూడా తగు సహాయము చేయగోరుచున్నారు.

రాయల్ కమిషను నియామకం

బెంగాల్‌లో దీర్ఘకొమకారణముగ కనివిని ఎరుగని మరణాలు సంభవించినవి. వీటన్నిటికి కారణములను విచారించి ఈ క్రింది హంశములపై సమాచారమును సేకరించుటకు వెంటనే రాయల్ కమిషను నొకదానిని నియమించవలెనని ఈసభవారు కోరుచున్నారు.

(అ) ప్రస్తుతపరిస్థితికి కారణము.

(ఆ) కొమనివారణకు ఎంతవరకు ప్రయత్నములు జరిగెను?

(ఇ) కొమనివారణనిర్వహణకు ప్రభుత్వము ఎంతవరకు పాయపడగలిగినది?

(ఈ) ప్రభుత్వం గైకొన్నచర్యలు ఎంతవరకు చాలినవి?

(ఉ) చావుసంఖ్యల నిజానిజములు, ప్రస్తుత కొమనువల్ల కలిగిన మరణము లెన్ని.

(ఊ) పసిపిల్లలు, చిన్నపిల్లల పోషణకు ఎంతవరకు చర్యలు గైకొనబడెను.

(ఋ) భారతదేశంలో ఏ ప్రాంతంలోగాని ఇట్టిస్థితి మళ్లీ రాకుండా ఏమి చెయ్యవలెను?

సర్ మహమ్మద్ యామిన్ ఖాన్ (ముస్లింలీగు), హుస్సేన్ భాయిలాల్జీ (స్వతంత్ర) గారలు పైసవరణకు కోటీసునిచ్చిరి

సగోత్రసప్రవర వివాహములు

భారత ఎసెంబ్లీలో ప్రభుత్వ ప్రతిఘటన

న్యూఢిల్లీ, నవంబరు 10:—

హిందువుల సగోత్ర, సప్రవర వివాహములను, అంతర్వర్ణ వివాహములను సశాస్త్రీయమైనవిగాచేయు బిల్లును సెలెక్టు కమిటికి పంపవలెనని నేడు శ్రీ గోవిందదేశ్‌ముఖ్ గారు భారత ఎసెంబ్లీలో ప్రతిపాదించిరి. బిల్లును ప్రజాభిప్రాయమునకు పంపగా 110 అనుకూలములగాను, 54 ప్రతికూలములగాను వుండెనియు, అన్ని ప్రాంతముల స్త్రీలు బిల్లుకు అనుకూలముగా నుండెనియు దేశముఖ్ గారు చెప్పిరి.

ఉమాలీసా, భాయ్ పరమానందు, పండిత నీలకంఠదాసుగారలు ప్రతిపాదనమును ప్రతిఘటించుచు సంఘ సంస్కరణకు సంబంధించిన యిట్టి శాసనమును శాసనసభవారు గావింప వీలులేదని చెప్పిరి.

లాల్ చందు నవల్రాయి, కైలాస్ నీహోనీ లాల్ గారలు బిల్లును సమర్థించిరి.

ప్రభుత్వ ప్రతిఘటన

లా మెంబరగు సర్ అశోకరాయ్‌గారు ప్రతిపాదనమును ప్రతిఘటించుచు యిట్లు చెప్పెను:— వివాహవిషయమున రాపు కమిటీవారు సమగ్రమైన శాసనమును తయారు చేయుచున్న సమయమున అచ్చట ఒక లోపమును, యిచ్చట ఒక లోపమును సవరించు యిట్టి శాసనములను చేయరాదు. బిల్లు విషయమై హిందువులలో భిన్నాభిప్రాయములు కలవు. తమ గోత్రములోని వారిని వివాహమాడ దలచువారికి స్పెషల్ మ్యారియేజి ఆక్టు ఉండనే యున్నది. కనుక తమ ప్రయోజనమునకై చట్టమునుమార్చి యిట్టి వివాహములను విధిపూర్వకముగా చేసికొన నిష్టపడెనని శాసనసభను కోరవీలులేదు. రావోపు సమావేశములో రావు కమిటీ బిల్లు చర్చకు వచ్చునట్లు చూచుటకు సాధ్యమైన ప్రయత్నము లన్నియు చేసెదను.

ఉపసంహరణ

ఈ వాగ్దానముతో సంతృప్తిపొంది దేశ్‌ముఖ్ గారు ప్రతిపాదనమును ఉపసంహరించుకొనిరి.

బళ్లారిసభల ప్రముఖులు

వేర్వేరు వ్యక్తుల భావ చిత్రములు

శ్రీ కోటంరాజు రామారావుగారు

".....మేధానిధులు ఆంధ్రదేశములో సమృద్ధిగా లభిస్తారని నేను సవాల్ చేసి చెప్పగలను" అన్నారు, శ్రీ కోటంరాజు రామారావుగారు తమ మొదటి వ్యాసములో (ఇది 9 వ తేదీ పత్రికలో ప్రకటితమైంది). ఆంధ్రమహాసభా బళ్లారి సమావేశమును గురించిన ఈ రెండవ వ్యాసములో శ్రీ రామారావుగారు, మహాసభ అంతదిగ్విజయంగా జరగటానికి ఆధార భూతులైన మేధానిధులను గురించి, సంతుష్టంగానే అయినా, బహు చక్కగా, వారి వారి ప్రత్యేక తలను, మనస్తత్వాలను శక్తిసామర్థ్యాలను, చిత్రించినారు.

సర్ విజయానంద

విజయనగరం మహారాజ కుమారులైన సర్ విజయానందగారు క్రీడారంగం వాడిమి పోడిమిలేని బీడు అయినప్పటికీ, గాలిపాటు కూడా గ్రహపాటుగా ఉన్నప్పటికీ, ఆటలో మేటిగనుక అతి జాగ్రత్తగా మూడేళ్లు తన ఆటసాగించుకుంటూ వచ్చారు. యువకులందరినీ, ఆకర్షించాడు. పడుచువాళ్లకందరికీ ఆయన పరమసురవు. ఆయనయందు వాళ్లకు భక్తివిశ్వాసాలు మెండు. ఆయన వస్తుతః గొప్పహోదావాడు, దానికితోడు, ఏదైనా ఉద్యమం చేపట్టితే పట్టుదలగా దీక్షగా పనిచేస్తాడు. అదిన్నీగాక ప్రచారప్రభావం బాగా తెలిసినవాడు. అందువల్ల ఆంధ్రదేశంలో పైతేనేమి, బయటపైతేనేమి ఆంధ్రుల కోరికలను కోర్కెలను స్థిరంగావివరించిలోకానికిబోధపరచాడు. ఇటీవల ఉచ్చస్థానంలోనుంచి పడిపోతూవుండిన ఆంధ్రోద్యమాన్ని పునరుద్ధరించాడు. ఆయన ఆటలో ముందంజ వేసే మొనగాడు. మంచి కథపట్టులో ఎప్పుడు ఏ అవకాశం లభిస్తుందో లెక్కించి చూచుకొని తలపడి తలంపుగా తటాలున డెబ్బకొట్టే నేర్పు తీర్పు కలవాడు. కాని రాజకీయరంగానికి క్రీడారంగాని ఒక భేదం వున్నదని వారనగమనించాలి. ఎదిరిపక్షం వారితో మనఆట సాగించేముందుగాని, ఆటమధ్యలో గాని చేతులు కలిపి "భాయి! భాయి!" అనకూడదు. అది క్రీడారంగమర్యాద కావచ్చు. కాని రాజకీయరంగంలో ముంచిదికాదు. సంయుక్తపరగణాలలోను, ఆంధ్రదేశంలోను ఆయన యున్మాదం ఇంకా ముందుకువచ్చి అగ్రతాంబూలం స్వీకరిస్తారు. కాని, ఆయన పేరు ప్రఖ్యాతి ఎక్కడ ఎక్కువ కావలసియున్నదో తేటతెల్ల మవుతూనే ఉంది ఆయనకు ఒక్కటే ప్రతిబంధకం ఉంది ఆయనకున్న "సర్" బిరుదు "శ్రీ"కారంగా మారవలెనని మిత్రులందరూ కోరుతున్నారు. శుభకరమైన ఆ మార్పు శీఘ్రంగానే జరగుతుందని నా నమ్మకం.

సి. వి. రెడ్డిగారు

నేను కాలేజీలో చదువుకునే రోజులలో ఇతడు నా సహాధ్యాయి. ఆ రోజులలో అతడు హాకీఆటలో చాలా చలాకీ చూపిచాడు. అట్టివాడు నేడు ఫ్యాక్టరీలు ఆడిస్తున్నాడు. అందులో పేరు గడిస్తున్నాడు. అతనికి ఊపిరి సలపని ఊహలున్నాయి. ఏది మాట్లాడినా ఆశంతో ఉత్సాహంతో మాట్లాడుతాడు శ్రీత్రవ్యాపార సాహసములకు అతనిమనస్సు పరుగెత్తుతూ ఉంటుంది. భారమైనరాయి కన్పిస్తే చాలు, అందులో ఒకభావశోహం ఉందంటాడు. గుట్టలమధ్యా చెట్టులమధ్యా దాగిఉంది రాగినని అంటాడు. ఆంధ్రరాష్ట్రం వచ్చి స్వతంత్రప్రభుత్వం వస్తే, ఆసామాజిక శక్త్యానుసారం స్వతంత్ర వ్యాపార పరిశ్రమలే వృద్ధిపొందాలని వాదిస్తాడు. రాబోయే ఆంధ్రరాష్ట్రంలో అతడు కాబోయే పారిశ్రామికశాఖామంత్రి యని నానిర్ణయం.

తిమ్మప్పచెట్టిగారు

ఈయన ఆంధ్రోద్యమానికి ఇటీవల లభించిన అమూల్యాభరణం అని నిశ్చయంగా చెప్పవచ్చు. "దూషణ భూషణ తిరస్కారంబులు శిరోరంబునకుగాని ఆత్మకు గావు" అనే గట్టిగుండె! పొగడినా తెగడినా చలించి పులకరించే శరీరంకాదు గిరిగింతలకు లోనగనిగట్టి నరగల సమయాన్యూర్తి సమృద్ధిగా వుంది. ఒక్కసారి స్థిరనిర్ణయం చేసుకున్నాడంటే, అతనిని కదలించడానికి పెద్దలుదిగిరావాలి మిత్రులను రంజింపచెయ్యడంలోనూ, ఎదిరిపక్షాన్ని బెదరించడంలోను సమానసమర్థుడు తాను గంభీరంగా వాదిస్తూ ఉపన్యసిస్తూవుండే సమయంలో, గభాలున చెక్కు పుస్తకం ఆసుముక్కలాసిన విసురు తాడు. ఎంగుకయ్యా అంటే, తినవాదనకు విలువహెచ్చడానికి.

పి. సుబ్బారావుగారు

చాలా సూక్ష్మగ్రాహి చురుకైనవనిషి. ఆ సభాసమావేశానికి చూటుగా ఉండి అంతరాత్మగా పనిచేసిన అసంకథానాయకుడు ఆయనే. కొత్తగా రంగస్థలానికివచ్చినవాడు గనుక, యింకా అనుభవం మీద అనేకరహస్యాలు గ్రహించాలి. ఇంకా ముందుకువచ్చి ప్రతివాద భంకరుడై పనిచెయ్యాలి. రాయలసీమలోని ఆంధ్రోద్యమ ప్రతికూల ప్రచార విమర్శకు విచ్ఛేదనాఖడ్గమనకు తిమ్మప్పచెట్టి అసలైన ఉక్కుచేతు అనేటట్లయితే సుబ్బారావుగారు ఖడ్గధారగా (పదునైనకత్తియంచుగా) ఉంటారు

భీమన్న చౌదరీగారు

తిమ్మప్పచెట్టికి ఒక్కటే ఒక్క మెట్టు క్రిందవాడు నిండుకుండ తొణకడు అందరిలోను పెద్దచెయ్యిగా పైచెయ్యిగా అధిపత్యం వహించగలడు స్వాతిశయం అసలేలేదు ఉత్సాహం పూర్తిగా ఉంది. భీకరమైన మీసాలు పెంచడంలో స్టాలిన్‌తో పోటీ చేస్తున్నాడు ఆంధ్రోద్యమప్రాతికూల్యమును ఛేదించే ఖడ్గానికి గట్టి పిడివంటి ఆయుధపట్టుగా ఉన్నాడు

భాస్కరాచార్య రామచంద్రశాస్త్రిగారు

ఈ వైశ్యసురువు బద్ధాంధ్రుడు వైశ్యసంఘానికి ఆయన ఎంత చెప్పితే అంత ఈ వైశ్యసంఘం ఐశ్వర్యంలోను జ్ఞానసంపదలోను మంచిస్థితిలో ఉంది ఆయన ఏ పంథా నొక్కితే, మిగిలిన వైశ్యులుకూడా అదే పంథా అనుసరిస్తారు. సభాసమావేశానికి సంబంధించిన రాజకీయ వ్యాపారకలాపం గాక, తదితరకర్మకాండంతకూ వీరే యూద్ధికులు ఈ వైశ్యప్రముఖుల అర్థబలమున్నూ, ఉత్సాహశక్తియున్నూ సూక్తనవిజ్ఞానికాసా సంస్కరణాభ్యుదయమునకై సద్వినియోగ మయ్యేటట్లుగా వైశ్యులు చేతిబట్టి కదపుతొక్కించేసామర్థ్యం వీరిలో వుంది వారి సారస్యసామర్థ్యంవల్ల గాయలనీ మమ్ము న్మందు మంచిదశలోకి రావాలి

వికటకవి

ఆయనలో ఒకరకం హాస్యరసం ఉంది అది నాజూకుగా ఉన్నా లేకపోయినా, వాసాగానికి ఘాటుగా తగులుతుంది కూటలు ఈటిపోటువలె గుచ్చుకోవుగాని, తారాచువ్వలవలె పైకెగిరి ప్రకాశిస్తాయి. హాస్యరచనలయందు సిద్ధహస్తుడు గొప్ప పంచాంగశ్రవణం చాలా విశోదంగా చేసి ఆనందింపజేశారు పాతకాలపు పండితుడు. పథలోకి వచ్చి, పూర్వాచారాలను, మూఢనమ్మకాలను ఖండిస్తూవుంటే, నావంటి నవీనులకు నవ్వుగాకమానదు ఆయన వికటవినోదరచనలయందు స్త్రీ పురుష శృంగారభావాలు గల భాగాలు యెక్కువగా పైకి కన్పిస్తున్నాయి కనుక ఆశృంగారశృంగభంగం చేస్తే మంచిది

ఎస్ రాజగోపాలచెట్టిగారు

సభాసమావేశ విజయకారకుడు ఆంధ్రత్వం ఆయనలో కళ్యాగలమై వుంది. ఈ మధ్యకాలంలో యెప్పుడూ యిటువంటి వ్యక్తిని నేను చూడలేదు కొత్తగా తగుదరుపుకున్న జనవారిలా లు వంటివాడు ఆయనకున్న ఉన్నతదర్శములు స్వచ్ఛంగా ప్రకాశిస్తుంటే, ఆయన రాజకీయ వ్యవహారపద్ధతులు నిష్కల్మషంగా ఉంటూ ఉంటే, అంతే చాలు వక్కని యుక్తి యుక్తమైన వాదనతో ఎటువంటి చర్చనైనా హెచ్చు స్థాయిలోకి తీసికొనివస్తాడు. గాలిగుమారం లాగున చెలరేగుతున్న వాద ప్రతివాదాలను తాను ఒక్క గంభీరోపన్యాస వర్షంతో చల్లబడేటట్లు చేయగలడు. ఈచిన్నవాడు అగ్ని నిప్పుపంటిస్వరం ఆతను తప్పకుండా ముందుకువస్తాడని పందెం వేసి చెప్పగలను ఆంధ్రమిత్ర వేసిన పందెం బాగా ఫలిస్తుందనే నానమ్మకం

యస్. పార్థసారథి, 'బికన్న'యగారు

పీరిదద్దరిలో దేశసేవాధురతి దివ్యంగాఉంది బళ్లారిలో వారికృషివల్లనే పొగాకుసాగు వాలం శీరు పటాలం ఉత్పత్తి అయింది ఏ ఆంధ్రమహాసభలోనూ అటువంటి వాలం టీరు దరం వాజుకాలేదు నావంటి దూరదృష్టరంతుడు ముప్పయి మూపాయాలు మళ్లీ వస్తాయనే ఆశలేకుండా పోగొట్టుకుంటే ఆ భటదళం చేసిన తప్పుకాదని మెచ్చుకుంటాడు మిత్రులు ప్రత్రికా విలేఖరులు రోంగకొకరిక్కింగంటే కట్టుంగా సమర్పించుకుంటే, అదికూడా ఆ వాలంటీరు వెంగళుల తప్పుకాదు కోస్తా ప్రాంతాలనుంచి వచ్చినవారిని ఒక సామ్యవాదిని యీ వాలంటీరులు పట్టుకొని పోలీసులకు ఒప్పజెప్పినప్పుడు ఆ వాలంటీరులు [illegible]

విమాన దాడి హెచ్చరికలు

ఒక శత్రువిమానం వచ్చినా యుండును

ప్రభుత్వంవారి ఉత్తరువు మార్చుట

మద్రాసు, నవంబరు 10:—

విమానదాడి రానున్నదను సమాచారం తెలియగానే, శత్రువిమానాల సంఖ్య ఎంత మనప్పటికి, ప్రజలకు హెచ్చరిక తెలుపుటకు ప్రభుత్వంవారు నిశ్చయించి, ఇండియా ప్రభుత్వంవారి అనుమతిపై, అక్టోబరు 25 వ తేదీ ప్రకటనను సవరించి, నేడు ప్రకటన జారీచేసిరి.

విశాఖపట్నంజిల్లాలో రేషనింగు

విశాఖపట్నం తాలూకాలో విజయనగరం తాలూకాలందు నవంబరు 9 నుండి బియ్యం రేషనింగు ఆర్డరు అమలు జరుగును. విశాఖపట్నం మునిసిపాలిటీ, మువ్వలవానిపాలెం, వాసపల్లిపాలెం, చిన్నవాల్తేరు, పెద్దవాల్తేరు, మద్దిలపాలెం, వెంకోజిపాలెం, రాపాసవానిపాలెం, నిక్కవానిపాలెం, చెట్లపాలెం, పొండపర్తి లలితానగరం, కాకాయపాలెం, కంచర్లపాలెం, గొల్లపాలెం, శ్రీహరిపురం, మల్కాపురం, యాడలందును,

విజయనగరం తాలూకాలో విజయనగరం మునిసిపాలిటీ అయ్యన్నపేట దుప్పాడి కోటపేట జమ్ము నారాయణపురం, కనపాక పల్లపెట్ట లక్ష్మీపురం, రేగ, తోటపాలెం మందు అమలు జరుగును.

ఎం. వి. జోగారావునాయుడుగారు, విశాఖపట్నం తాలూకాకును, వై. వి. కృష్ణారావుగారు విజయనగరం తాలూకాకు రేషనింగు ఆఫీసరుగ నియమింపబడిరి.

నవంబరు 21 నుండి బియ్యం రేషనింగు ప్రారంభించుటకు ప్రభుత్వంవారు నిశ్చయించిరి.

స్త్రీ శైశవ దీనుల ఘోషా ఆస్పత్రులందు చికిత్సకై పంపబడునపుడు వారికి కాపలాగా స్త్రీ వార్డనులనే నియమించవలెనని ప్రభుత్వమువారు నిర్ణయించిరి.

అనంతపూరు జిల్లాలో ధాన్యం బోరుగా కేవలం విక్రయించకూడదని జిల్లాకలక్టరు వారు ఉత్తరువు చేసిరి.

టాకీఫాటు నెం 18 ట్రవలోగు మంచూరియా అను ఫిల్మ్ మద్రాసు రాష్ట్రమందు ప్రదర్శింపరాదని ప్రభుత్వమువారు నిషేధించిరి.

వ్యవసాయ డైరెక్టరు యిచ్చు అనుమతి నిది యీ రాష్ట్రములో ఎవ్వరు నవంబరు 1 తరువాత పంటలకు ఎరువులు విక్రయించరాదని శాసించుచు, మద్రాసు మెన్యూరు లకు లైసెన్సు ఆర్డరు జారీచేసిరి.

ఇండియాలో నున్న అమెరికా సైనికుల కాటాధాన్యమన్నింటికి మోటారుబండ్ల పన్నుల పట్టం వర్తించదని ప్రభుత్వమువారు ఉత్తరువు చేసిరి.

హోటలు విందుల అతిథి సంఖ్యా నిర్ణయం

మద్రాసు, నవంబరు 10:—

మదరాసునగరంలో హోటల్సు కాఫీ హోటల్సు మున్నగు వాటియందు బియ్యంతో సంబంధించిన వంటకములు వడ్డించే విందులకు అతిథులు 30 మందికి మించియుండరాదని నిషేధించుచు ప్రభుత్వంవారు హోటలు యజమానులకు ఉత్తరువు చేసిరి.

కొబ్బరికాయల ఎగుమతులపై నిషేధము రద్దు

కొబ్బరికాయల నీ రాష్ట్రమునుండి అనుమతి లేనిదీ ఎగుమతి చేయరాదను నిషేధమును ప్రభుత్వమువారిపుడు తొలగించిరి.

కాగితంవర్తకు లందరు పక్షాని కోసారి లెక్కలను చూపాలను ఫిబ్రవరి 16 వ తేదీ ఉత్తరువును ప్రభుత్వమువారు రద్దుచేసిరి.

బళ్ళారిజిల్లాలో ఉత్తకలు పంచాయతీ బోర్డును రద్దుచేసి తిరిగి ఫిబ్రవరి 1 లోగా యేర్పడవలెనని ప్రభుత్వంవారు ఉత్తరువును చేసిరి.

విత్తులదానం

1945-46 సంవత్సరమున క్రొత్తభూములను సాగుచేయుటకు పేదరయితులకు విత్తులు దానం చేయుటకు (కాయగూరల విత్తనాలు కూడా) జిల్లా ఒక్కింటికి రూ 100 చొప్పున ఖర్చుచేయుటకు వ్యవసాయశాఖ డైరక్టరుకి ప్రభుత్వంవారు అధికార మిచ్చిరి.

త్రిచిల్లిపుత్తూరునందు ప్రత్తివిత్తులఫారము పనిచేయించుటకు ప్రభుత్వంవారు రూ 22,900 మంజూరుచేసిరి.

దత్తమండలాలకు సహాయం

మైసూరు ప్రభుత్వంవారు యిచ్చిన విరాళం రూ 10,000 బళ్ళారిజిల్లాకు 45000, అనంతపూరునకు 4500, కర్నూలునకు రూ 1,000 మదరాసు ప్రభుత్వంవారు పంచిరి. అవి కఱువు సహాయ కేంద్రాలందు పుత్రులకు స్త్రీలకు బట్టలు కొనియిచ్చుటకును, బిడ్డలకు పాలుకొని పోయుటకు ఖర్చు చేయమని కలెక్టరులకు తెలిపిరి.

బుడమేరు ప్రాజెక్టు

కృష్ణజిల్లాలో బుడమేరు ప్రాజెక్టు యిటీవల సస్యాభివృద్ధి కార్యక్రమం అనుసరించి పనిప్రారంభించుటకు ప్రభుత్వంవారు అన్నియేర్పాటులు చేసి యున్నిలిపివేసిరి. అది అనుసరణీయమయినదికాదనియు, పనిచేయుటకు కావలసిన ఉద్యోగుల సిబ్బంది వేరుచోట్ల యింత కన్న యెక్కువ అవసరమగు పనులకు అవసరమగుట చేతను, బుడమేరు ప్రాజెక్టు నిలిపివేయబడినదని అధికారవర్గములందు విచారింపగ తెలియుచున్నది.

కళింగపట్నం ఉప్పునకొరతం

కళింగపట్నంలో నది సముద్రంలో కలిసినచోట 31 వ తేదీ తుపాను సందర్భమున సముద్రపుకెరటాలు పెనుగాలివలన నదిలోనికి పొర్లివచ్చి గ్రామానికి కొంతి నష్టం కలిగించినట్లు వార్తలు వచ్చెను.

శ్రీ రామదాసు పంతులు గారి శిలావిగ్రహం

నెలకొల్ప ఆంధ్రసహకార యూనియను తీర్మానం

(మా విలేఖరులవద్దనుండి)

రాజమహేంద్రవరము, నవంబరు 9:—

ఆంధ్రదేశ కో-ఆపరేటివు యూనియను వారి ఎక్జిక్యూటివు కమిటీ మీటింగు 31-10-48 తేదీని చెన్నరాష్ట్రి కో ఆపరేటివు బ్యాంకులో శ్రీ పి. కేశవరావుగారి అధ్యక్షతక్రింద సమావేశమై అనేక తీర్మానములను గావించిరి.

తిరుపతిలో జరిగిన 12 వ ఆంధ్రరాష్ట్ర సహకార మహాసభ 42 వ తీర్మానమును చర్చించి శ్రీ వేమవరపు రామదాసుపంతులు గారియెడ ఆంధ్రసహకారులకు గల గౌరవమును చూపుటకుగాను శ్రీవారి శిలావిగ్రహమును నెలకొల్పుటకు తీర్మానించిరి. ఇందులకు కావలసిన సొమ్మును వసూలుచేయుటకు ఆంధ్రదేశ సహకార యూనియను జనరల కార్యదర్శి శ్రీ మారిన నరసన్నగారికి కమిటీవారు అధికారమిచ్చిరి.

రాయలసీమ చెంగాల్ కరువునిధులకు సహకార సంఘములు తమ సాముదాయ ప్రయోజన నిధినుండి విరాళములను యిప్పించవలసినదిగా ఆంధ్రదేశములోని సహకార సంఘములను కోరుచు తీర్మానమును గావించిరి.

శ్రీ వి. ఆర్. సత్యనారాయణగారి ఆహ్వానమును అంగీకరించుచు 13 వ ఆంధ్రరాష్ట్ర సహకార మహాసభ కడపజిల్లా రాజంపేటలో క్రిస్టమస్ శెలవులలో జరుపుటకు తీర్మానించిరి.

రాయలసీమలో తీవ్రమగు సహకార ఉద్యమప్రచారమును జరుపుట కొకరిని పనిపై నియమించుటకు యూనియనువారు తీర్మానించిరి.

ఆంధ్రదేశంలో జాతీయ ఐక్యవారం సభలు

ఆంధ్రదేశంలో ఈ క్రింది గ్రామాలలో భారత కమ్యూనిస్టుపార్టీవారి ఆదేశానుసారం జాతీయ ఐక్యవారం సభలు జరిగినవనియు ప్రతిచోట ఊరేగింపు జరిగెననియు, పాఠశాలలలో ఆహారసమస్య జాతీయ ప్రభుత్వ స్థాపన, నాయకుల విడుదల గూర్చి తీర్మానములు గావింపబడెననియు మా విలేఖరులు వ్రాయుచున్నారు.

కర్నూలులో పి. కోటయ్యనాయుడుగారు, గుంటూరులో ఎం. హనుమంతరావుగారు, కేవల్లెతాలూకాలో శ్రీమాదలవీరభద్రరావుగారు, పెడనలో పడమటి కోటీశ్వరరావుగారు, భీమవరం గ్రామంలో బోగారాయణరావుగారు, గన్నవరం తాలూకాలో అట్లూరు శ్రీమన్నారాయణరావుగారు, కడపలో శ్రీ వరదారెడ్డిగారు, తాండవలో పిడికిటి హనుమయ్యగారు, తేలప్రోలులో డా॥ పి. కొండలరావుగారు, బెజవాడలో కాట్రగడ్డ నారాయణరావుగారు బహిరంగసభలకు అధ్యక్షత వహించిరి.

కొన్నిచోట్ల నాయకుల విడుదలకోరు మహజర్లపై ప్రజల సంతకములు తీసికొనబడెను. కమ్యూనిస్టుపార్టీకి విరాళాలు ప్రోగచేయబడెను. కాకినాడలో జాతీయప్రభుత్వ నాయకుల విడుదలకు సంబంధించిన నినాదాలుగల అట్టలను పోలీసువారు స్వాధీనపరచుకొనిరి.

నరసాపురంవర్తకులకు జరిమానాలు

నర్సాపురం, నవంబరు 9:—

గత ఏప్రియల్ నెలలో ఈ గ్రామంలో పంచదార, అగ్గిపెట్టెలు దొరకక ప్రజలు చాల యిబ్బంది పడ్డారు. అందుపై నర్సాపురం తహశీల్దారుగారు కిరాణాకొట్లవారు సోదాచేసి పంచదార, అగ్గిపెట్టెల స్టాకు పట్టుకొని 84 (4) ఇండియా రక్షణచట్టము ప్రకారం జాయింటు మేజస్ట్రేటుగారివద్ద కేసులు దాఖలుచేసినారు.

స్థానికవర్తకులు శ్రీ కారుమూరి సత్యనారాయణ, కారుమూరి సుబ్బారావు, బలభద్ర వెంకటసుబ్బయ్య, అప్పన పెదసుబ్బారావు, చక్కా వెంకట్రామయ్య, వంకాయల వెంకటరత్నం గార్లపై పంచదార అగ్గిపెట్టెల స్టాకులను బోర్డుపై వ్రాసియుంచలేదనియు సరుకు వుండియూ విక్రయించలేదని నేరములు ఆరోపింపబడెను. జాయింటు మాజిస్ట్రేటుగారు నిందితులందరిని నేరస్థులుగ నిర్ణయించి నూరు రూపాయల మొదలు 400 వరకు జరిమానాలు, జరిమానా చెల్లింపనిచో శిక్షలు విధించారు.

అనకాపల్లి మునిసిపలు వైస్ఛైర్మెనుకు సన్మానం

అనకాపల్లి, నవంబరు 8:—

మ్యునిసిపల్ వైస్ చైర్మెన్ పదవికి పోటీలేకుండా, ఎన్నుకోబడిన శ్రీ గ్రంథి రామమూర్తిశెట్టిగారి గౌరవార్థము స్థానికవైశ్యయువజన సంఘమువారు తే 7 దీన సాయంభోజనపు విందు గావించిరి. సన్మానసభకు కాకినాడ పురపాలకసంఘాధ్యక్షులు జమీందారు శ్రీ పైండా వెంకటనారాయణశ్రేష్ఠిగారు అధ్యక్షత వహించిరి. శ్రీ రామమూర్తిశెట్టిగారిని ప్రశంసించుచు, అనేకమంది ప్రముఖులు ఉపన్యసించిరి.

ఢిల్లీలో ఆంధ్రనాయకులకు సన్మానం

కొత్తఢిల్లీ, నవంబరు 8:—

నిన్నటి వుదయం కొత్తఢిల్లీలో స్థానికాంధ్రులు కార్యాంతరంమీద యిక్కడికి విచ్చేసిన ఆంధ్రప్రముఖులైన విజయనగరం మహారాజ కుమార్ గారికి, ఆంధ్రపత్రిక సంపాదకులు శ్రీ శంభుప్రసాద్ గారికి, సింధు ఆజ్ఞర్వరు పత్రికా సంపాదకులు కోటంరాజు పున్నయ్యగారికి స్వాగతం యిచ్చారు. ముందు ఫలహారాలు అయినతర్వాత అతిథులలో ఒకరైన శ్రీ వ్యాపతి నారాయణమూర్తిగారు ముఖ్యనాయకుల్ని పరిచయం చేశారు. భారతదేశ రాజధాని నగరం ఢిల్లీలో ఆంధ్రులకి తగిన ప్రాతినిధ్యం లేకపోవడం శోచనీయంగా వుందనీ త్వరలోనే ఢిల్లీలో ఆంధ్రమహాసభ స్థాపించి ఆంధ్రవిజయ పతాకం ఢిల్లీలో కూడా ఎగిరేటట్టు చెయ్యాలని అన్నారు.

తర్వాత కేంద్రశాసన సభాసభ్యులు కె. యస్. గుప్తాగారు ఢిల్లీలో ఆంధ్రులకి ప్రత్యేకత లేకుండా మద్రాసీల క్రిందనే సమ అవుతూ వుండటం బాగాలేదని అన్నారు. వివిధ ప్రభుత్వశాఖల్లో ఆంధ్రులు చాలా శక్తివంతగా ఉన్నారనికూడా సప్తగారు చెప్పారు.

తర్వాత శ్రీ కె. రామగోపాల్ గారు ఢిల్లీలో ఆంధ్రమహాసభ శాఖ స్థాపించాలని సూచించారు.

విజయనగరం మహారాజ కుమార్ గారు మాటలాడుతూ యీ శాఖ పెట్టడం అత్యవసరమని అన్నారు. సభకు విచ్చేసినవారిలో ముఖ్యులు శ్రీ హెచ్. యమ్. రెడ్డి, శ్రీ ఏకాంజనేయులు (గుంటూరు), శ్రీ యార్లగడ్డ రామనాథబాబు (బెజవాడ), శ్రీ జి. వి. కృపానిధి ప్రభృతులున్నారు.

కృష్ణాజిల్లా ఎడ్లపోటి పందెములు

కనుమూరు, నవంబరు 8:—

కృష్ణాజిల్లా జాతీయ యువజనసంఘ పక్షాన సంప్రదింపులతో కనుమూరుగ్రామ జాతీయయువజనసంఘమువారు 7-11-48 వ తేదీన ఎడ్లతో పోటీపందెములు జరిపినారు. పందెములలోని ప్రథమభాగం 23, ఫర్లాంగుల జ్వారి. అందులో ప్రథమమున తాతినేని పేరరాఘవయ్యగారి ఎడ్లు. వాటికి రెండు పెండిగంటలున్ను, ద్వితీయమున మైనేని సత్యంగారి ఎడ్లు. వాటికి రెండుపెండిగంటలున్ను ప్రత్యేక బహుమతి పెండిగంట పకటి మండవ వెంకటరత్నంగారి ఎద్దున్ను పొందినవి. మొదటిబహుమతి పొందినఎడ్లు 15 నిమిషములు, రెండవబహుమతిని 16 నిమిషముల 35 సెకండ్లున్ను, ప్రత్యేకబహుమతి 16 నిమిషముల 52 సెకండ్లులో స్వాధీనించినవి. ప్రజాసమూహమువలన ద్వితీయమున జరుగవలసిన బరువులాగు పందెము రాయిదాబీయవలసివచ్చెను.

ఆహ్వాన సంఘ అధ్యక్షులు రామినేని గోపాలకృష్ణయ్యగారు, కార్యదర్శి మూరపనేని వెంకట్రామయ్యగారు, మెంబర్లు మూరపనేని లక్ష్మీనారాయణగారు, యిరి వెంకటసుబ్బయ్యగారు, రామినేని నరసింహారావుగారు చక్కని ఏర్పాటులు గావించిరి.

భీమవరంలో కలరా

భీమవరం, నవంబరు 8:—

భీమవరం పంచాయతీ ఏరియాలో పదిహేనురోజులుగా కలరా ప్రవేశించి నది ఇప్పటికి దాదాపు 21 మందికి కలరా వ్యాధి తగిలినట్లు, పదిహేనుమంది మరణించినట్లు వార్తవచ్చినది. చుట్టుప్రక్కలగ్రామములలో కూడ కొలది కొలది కలరాకేసులు ఉన్నట్టుకూడ తెలిసినది. ఈమధ్య జిల్లా హెల్త్ఆఫీసరుగారి ఊర రెండుమూడు దినములు మకాం జేసినారు.

బందరుతాలూకాలో బెంగాలు కరువునిధికి వసూళ్లు

పెడన, నవంబరు 8:—

బందరుతాలూకాలోని రైతుయువజన సంఘములు యింతవరకు బెంగాలు కరువు నిధికి రు 186 వసూలుచేసి కలకత్తాలోని బెంగాలు పీపిల్స్ రిలీఫు కమిటీవారికి పంపియున్నారు. ఒక పెడన గ్రామంలో మాత్రం రు 180 వసూలైనవి.

భీమవరంలో మిర్చి అమ్మకం

భీమవరం, నవంబరు 8:—

స్థానిక ఆహారపదార్థముల ధరల నిర్ణయ సంఘమువారు మిర్చిధర పీశె రు. 1-8-0 నుండి రు 1-12-0 కు హెచ్చించినారు. అది మొదలు, మిర్చికి ప్రజలు ఇబ్బందిపడనవసరం లేకుండా, దొరకుచున్నది. మొన్నటి బుధవారం సంతలో మిర్చి ధారాళముగ విక్రయించినారు.

రాష్ట్రరైతుసంఘం వసూళ్లు

బెజవాడ, నవంబరు 9:—

బెంగాలుకరువునిధికిగాను ఆంధ్రరాష్ట్ర రైతుసంఘంవారికి వివిధ గ్రామాలనుండి రు 342-3-0 రొక్కం, కొంత ధాన్యం పంపబడెననియు, యీ మొత్తం పీపుల్సు ఫుడ్ కమిటీవారికి పంపబడినదని ఆంధ్రరాష్ట్ర రైతు సంఘం ప్రధాన కార్యదర్శిగారు వ్రాయుచున్నారు.

మదరాసు ధరలు

వేరుసెనగ

మద్రాసు, నవంబరు 11:—

(531 పౌ॥ బా॥ 1-కి ఎక్సు కోస్తాగిడ్డంగులు)

క్రొత్తరకం మెషిన్ పప్పు ఆఫీసురకం		
,, ,, ,,	75-0-0	75-8-0
వేరుసెనగనూనె (ఇంగ్లీషుకొండి 500 పౌనులు గలది 1-కి చొక్కరకం	స్టాకులేదు	
ఎక్స్ పెల్లర్ (Inclusive of sales tax)	Rs. 159-0-0	160-0-0
టెంకాయనూనె 38 పౌనులు గల డబ్బా 1-కి	17-5-9	
ఆముదము (మిల్ డిలివరి) ఎక్సుపెల్లరు పర్ ఇంగ్లీషు కొండి 500 పౌనులు గలది 1-వ రకం	205-0-0	
పత్తి రకాన్పూరు	43-15-3	46-5-9

బంగారు వెండి ధరలు

చెన్నపురి, నవంబరు 11:— 1-0 కం.

పవరను 1-కి (టోకు ధర)	58-4-0	
పవరను 1-కి (చిల్లర ధర)	53-6-0	
పెట్లా బంగారు (తులం)	76-8-0	
గోల్డు మూసా తు 1-కి	76-0-0	
సీమ వెండి తులము 100-కి (రేటు)	122-0-0	
వెండి తులం 1-కి	1-3-6	

ధాన్యపు ధరలు

మద్రాసు, నవంబరు 11:—

పంజాబు సెనగలు 205	30-6-9	30-8-9
కందులు (205 పౌ)	33-11-9	
ఉద్దులు (225 పౌ)	30-0-9	31-0-9

ప్రభుత్వ కార్యదర్శివద్దకు అమలాపురం రైతుల రాయబారం

మద్రాసు, నవంబరు 9:—

నేటిదినమున మదరాసుప్రభుత్వ కార్యాలయ శక్రటరీగారివద్దకు గోదావరి సెంట్రల్ డివిజనులలోచేరిన రాజోలు అమలాపురం తాలూకా రైతులు తరపున శ్రీ తురగా లక్ష్మీవెంకటరామారావుగారున్ను మరి కొందరు రైతులున్ను 2 వ పంటలోకలై సేవక్ స్కీముగురించి అమలుపరచుటలో కొందరి రైతులకు జరిగిన అపార నష్టమును గురించి విమర్శించి చెప్పినారు. శ్రీ శక్రటరీగారు కడుశ్రద్ధతో ఆలకించి అతిశీఘ్రములో ఉత్తర్వులు ఇస్తామని కలవిచ్చినారు.

డా॥ బెసెంటు శిలావిగ్రహం

కీ॥ శే॥ డా॥ బెసెంటు భారతభూమిపై అడుగిడి నవంబరు 16 తేదీకి 50 ఏండ్లు అవుతుంది. ఆరోజు వుదయం 9½ గంటలకు అడయారులో పుష్పవర్షం జరుగుతుంది. సాయంత్రం 5½ గంటలకు మెరీనాలో డా॥ బెసెంటుచిగ్రహాన్ని బహిరంగం చేస్తారు.

ఎం. ఎస్. ఎం. యస్. బి. ఆర్ రైల్వేలు ప్రభుత్వం తీసుకొంటుంది

ఢిల్లీ, నవంబరు 9:—

ఇండియా ప్రభుత్వంవారు బి. ఎన్. ఆర్., ఎం. ఎస్. ఎం, ఎస్. బి. ఆర్. కంపెనీలను కొనుటను గూర్చి రాయబారాలు పూర్తియైన వని తెలియుచున్నది. ఈ నిమయమై సర్ ఎడ్వర్డు బెంటుహాలుగారు రైల్వేబడ్జటు ఉపన్యాసమునందు తెలిపెదరు.



వసంత కుసుమాకరము

మధుమేహము, రాచపురుగులు, జీర్ణసుఖవ్యాధులు, శుక్లనష్టము, నరముల బలహీనత, అతిమూత్రము, తెల్లకుసుమవ్యాధులకు, బాగుగ పనిచేయును. మా ఔషధము, పాశ్చాత్యదేశములయందు వాడబడి ప్రఖ్యాతి గాంచినది. 1 తులము రు. 20-0-0. కేటలాగు, సలహా ఉచితము.

శ్రీ కృష్ణ ఆయుర్వేదఫార్మసీ, ఏలూరు.



DIAMOND T

మోటారు ట్రక్కు

సుప్రసిద్ధమైన యీ డైమండు T బ్రేడుమార్కు గల ట్రక్కులను 30 సంవత్సరములుగా నిర్మించుచున్న మేము, యుద్ధం ముగియుటంతోటే, యుద్ధానుభవఫలితంగా అభివృద్ధిచేసి, తిరిగి బండ్లను పంపగలము. అవి మీకూ చాలా సరసమైన ధరలకు లభించును. అవి అందరగానుండి శక్తివంతంగా పనిచేయును. అవి నిశ్చయంగా డైమండు T ట్రక్కులుగా నుండును. బ్రేడుమార్కువలననే అవి సర్వకాలాలలోను ఉత్తమోత్తమమైనవిగా యెంచబడినవి.

అన్నిరకాలు...అన్నిసైజులు...1 నుంచి 20 టన్నులవరకు...
డీసెల్, అండ్ పెట్రోలుపవరు, ప్రత్యేక బన్సు మోడల్సు.

DIAMOND T MOTOR CAR CO. CHICAGO, ILLINOIS, U. S. A.

No 595.





కన్యాకుమారి ఆలయం



హిందూదేశపు దక్షిణకొనన్నున్న కన్యాకుమారి అగ్రంలో, పూజాపునస్కారములకు ప్రఖ్యాతి గాంచిన కన్యాకుమారి ఆలయం వుంది. పేలకొలది ప్రజలు అన్నికాలములలో ద్విసాగర్ సంగమస్థలంవద్ద, నిర్మలశీతలోదకములలో గృంకులిడుచున్నారు.

అవిధముగనే హిందూదేశములో లక్షలాది జనులు హామాం సబ్బుయొక్క శీతలమైన నురుగుతో స్నానమాచరించి ఆనందించుచున్నారు.

హామామ్ సబ్బుయొక్క నూతన ఆకారమును తిలకించుడు.

టాంకో సేల్స్ డిపార్టుమెంటు
మద్రాసు - శికింద్రాబాదు.

హామామ్

మీ స్నానమునకు యోగ్యమైన గొప్ప సబ్బు.

T. S. 2944

అసెంబ్లీలో ప్రశ్నోత్తరములు

(1-వ పేజీ తరువాయి)

జారీచేయబడినవా? (నవ్వు) చాలామంది సెక్యూరిటీఖైదీలను విడుదలచేసినను, సౌహార్దరాష్ట్ర ఎసెంబ్లీ కాంగ్రెస్‌సభ్యుల నెందుకు విడుదలచేయలేదు.

హోంమెంబరు: వారెట్టి ఉపద్రవకారులుగా నుండవలెనో అందుబట్టి తెలియుచున్నది (బిగ్గరగా నవ్వు).

ఇటలీఖైదీలకు అల్లుళ్లకు జరుగదగ్గ మర్యాద

దేశముఖ్: ఇటలీఖైదీలను పంపివేసినచో నేనకు సివిల్‌ప్రజలకు యెక్కువ ఆహారము లభించునని బ్రిటిషుప్రభుత్వమువారికి తెలుపబడెనా?

సెక్యూరిటీఖుయిదీల సంఖ్య

ఛటోపాధ్యాయగారి ప్రశ్నకు ప్రత్యుత్తర మొసంగుచు హోంమెంబరు యిట్లు చెప్పెను:—

1948 సం॥జనవరి 1 తేదీన డిటెన్షనులో నున్న అన్ని బాపతుల సెక్యూరిటీఖైదీల సంఖ్య 9858. గత సెప్టెంబరు 1 తేదీన యిట్టి వారిసంఖ్య 10,780. కాని ఆ తారీఖు తరువాత చాలమంది ఖైదీలు విడుదలచేయబడినట్లు తెలిసెను. సెప్టెంబరు 30 వ తేదీ 1948 సంవత్సరపు మూడవ రెస్యులేషను క్రింద కేంద్రప్రభుత్వ వారంట్లననుసరించి డిటెయిను చేయబడిన వారిసంఖ్య 10. 1948 సంవత్సరమున యిట్టి ఖైదీలెవ్వరును విడుదల చేయబడలేదు. సదరు రెస్యులేషనుక్రింద రాష్ట్రీయ ప్రభుత్వములు యెంతమందిని డిటెయినుచేసిరో యెంతమందిని విడుదల చేసిరో తెలియదు.

కాంగ్రెసు ఖైదీల సంఖ్య

1948 సంవత్సరం సెప్టెంబరు 1 తేదీన కాంగ్రెస్ ఉద్యమ సందర్భమున అన్ని రాష్ట్రములలోను చెరసాలశిక్ష ననుభవించుచున్న వారిసంఖ్య 19, 284, డిటెన్షనుక్రింద నున్న వారిసంఖ్య 8,078 విడుదలచేయబడిన సెక్యూరిటీ ఖైదీలసంఖ్య 7,447.

వార్తాపత్రికలపై ఉత్తరువు

భారతదేశములో కరువు, ఆకలి మరణములకు సంబంధించిన వార్తలను, వ్యాఖ్యలను ప్రచురించుటకు పూర్వము సెన్సారుకు పంపవలెనని బెంగాలు ప్రభుత్వమువారు ఒక్క బెంగాలు పత్రికకు మాత్రము ఉత్తరువు గావించిరి. మరే పత్రికపైనను యిట్టి ఉత్తరువును ఏ ప్రభుత్వము జారీచేయలేదు. విదేశములలో ప్రచారము విషయమై ఇండియాకు వచ్చు కేబిలు వార్తలు తప్ప మరెట్టి విషయములు ప్రభుత్వమువారికి తెలియవు. ఈ వార్తలు పత్రికలలో ప్రచురింపబడియేయున్నవి. అని నియోగిగారి ప్రశ్నకు ప్రత్యుత్తర మొసంగుచు సర్ సుల్తాన్ అహమ్మద్ గారు చెప్పిరి.

జాతీయయుద్ధరంగ వ్యయము

జాతీయయుద్ధరంగము 1942 సం॥ మార్చి 11 తేదీన స్థాపింపబడెను. 1942-43 సం॥న దానికి 38,26,295 రూపాయలు ఖర్చయ్యెను, అని సర్ సుల్తాన్ గారు చెప్పిరి.

త్రివేది:—ఈవిషయము మింకను విచారణలో నున్నది. బ్రిటిషు ప్రభుత్వముతో సమాలోచనలు జరుగుచున్నవి.

నియోగి:—భారతదేశమునందలి కుటుంబములలో యించుమించు అల్లుళ్లకు జరుగుచున్న మర్యాద ఇటాలియను ఖైదీలకు జరుగుచున్నమాట వాస్తవమేనా? (నవ్వు)

త్రివేది:—అంతర్జాతీయ ఒడంబడికల ననుసరించి ఇటాలియన్ ఖైదీలను చూచుచున్నాము.

నైరుతి పసిఫిక్ యుద్ధం:

బూగెన్‌విల్లీవద్ద సంఘర్షణలు

పసిఫికులో కొన్నిమిత్రనౌకల ముంపు

లండను, నవంబరు 10:—

ఉత్తర సోలమన్సులో బూగెన్‌విల్లీకి కొంతదూరమున శత్రుబలాలు వందలకొలది విడిసినవి. వాటిపై బూగెన్‌విల్లీలోని మిత్రరాజ్యనావికులు టాంకులు ప్రయోగిస్తున్నారు.

మూడు జపాన్ డిస్ట్రాయర్ నౌకలు, ఒక పెద్దక్రూయిజరు నౌకల రక్షణతో 21 నౌకలలో శత్రుబలాలు వచ్చిదిగినవి.

తీరానికివచ్చిన శత్రుబలాలకు మిత్రరాజ్యఫిరంగుల కాల్పులతాకిడి బాగాతాకలిగింది.

బూగెన్‌విల్లీ నైరుతిన కోస్తాలో మిత్రరాజ్యబలాలు తమస్థావరాలను పదిలపరచుకుంటున్నవి.

లరుమూకు దక్షిణదిశన ముఖ్యమైన మిత్రబలస్థానము లున్నవి. ఆగ్రదళాలు మరికొంత ముందుకు వెళ్లి మెరకప్రదేశం చేరినవి.

అమెరికన్ నౌకలమునుపు

దక్షిణ పసిఫిక్‌లో 2 అమెరికా డిస్ట్రాయర్ నౌకలు మునిగినవనీ, అట్లాంటిక్‌లో మరొక నౌక దెబ్బతిని పోయిందనీ అధికారరీత్యా తెలియచేశారు.

న్యూఇంగ్లండు తీరాన కావియెంగ్ సమీపంలో ఒక జపాన్ వాణిజ్యనౌక మిత్రరాజ్యవిమానాలు విసిరిన బాంబుదెబ్బకు మునిగిపోయింది. నౌక ప్రమాణం 10,000 టన్నులు.

ఇటీవలి సంఘర్షణలలో 57 జపాన్ విమానాలు నాశనమైనవని జనరల్ మెక్ ఆర్థర్ కార్యాలయంనుండి నేడు ప్రకటించారు.

మధ్యధరాసముద్రంలో 7 శత్రునౌకల ముంపు

లండను, నవంబరు 10:—

మధ్యధరాసముద్రంలో 7 జర్మను నౌకలను బ్రిటిషు సబ్‌మెరైనులు ముంచినవనీ మరి ఆరు శత్రునౌకలు మునిగివుండవచ్చునని, ఇవి కాక ఆరు శత్రునౌకలు దెబ్బతిని వుండవచ్చునని అధికారరీత్యా వెల్లడయినది.

బ్రిటిషుసైనికుల వినోదములు

బ్రిటిషుసైనికుల వినోదములకను ఖర్చులో 2/3 వంతులు బ్రిటను, 1/8 వంతు ఇండియాప్రభుత్వమువారు భరించుచున్నారని దేశముఖ్‌గారి ప్రశ్నకు సమాధానమిచ్చుచు దేశరక్షణశాఖ ప్రతినిధి చెప్పెను.

అరువు, కవులు సహాయము

అరువు, కవులు బిల్లు ననుసరించి అమెరికా పంపిన సరుకులకుగాను కొన్ని డిపార్టుమెంట్ల ఆదాయములను అమెరికాకు తాకట్టుపెట్టినసంగతి నిజమేనా అని సర్దార్ మంగళసింగుగారు దృఢముగా 'లేదు' అని ఆర్థికసభ్యుడు చెప్పెను.

ఇండియా అమెరికాల మధ్య అరువు కవులు ఒడంబడిక యెట్టివి జరిగెనా అని మంగళసింగుగారు ప్రశ్నింపగా 'లేదు' అని ఆర్థికసభ్యుడు చెప్పెను.

సంభాషణలు జరుగుచుండిన మాట వాస్తవము కాదాయని యడుగగా, సంభాషణలు జరుగుచుండెనుగాని, ప్రస్తుతసమయమున పరస్పరసహాయమునకు సంబంధించిన ఒడంబడికపై చర్చలు ఆపుచేయబడెనని ఆర్థికసభ్యుడు చెప్పెను.

మాస్కో నిర్ణయం ఇటలీకి అగోచరం

బడోగ్లియో ప్రభుత్వకార్యాలయ ప్రకటన

లండన్, నవంబరు 10:—

మాస్కో నిర్ణయానంతరం ఏర్పడేకమిటీవారు ఇటలీలో ముసోలినీ ఆగ్రహానికి పాత్రులైనవారినే దండించగలరేమో అనేభయాన్ని వెలిబుచ్చుతూ బడోగ్లియో ప్రభుత్వ కార్యాలయం మాస్కోనిర్ణయాలపై ఇలావ్యాఖ్యానిస్తూ ప్రకటించిందని దక్షిణ ఇటలీలోని రాయిటర్ ప్రత్యేకవిలేఖరిమూలంగా తెలుస్తున్నది.

"మాస్కో సంభాషణలను గురించి మాతో నేరుగా ఎవరూ ప్రస్తావించలేదు. రేడియోవార్తలు విని గ్రహించిన సమాచారం తప్ప అందు విషయమై మరి మాకేమీ తెలియదు. బ్రిటన్, అమెరికా, రష్యా, గ్రీసు, యుగోస్లావియాల ప్రతినిధులగల కమిటీ ఒకటి ఇటలీసమస్యల చర్చింస్తుందనా వినికిడి.

"ఫాసిస్టులందరినీ ఇటలీలో పదవులలనుండి తొలగించివేయవలెనని మాస్కోలో నిర్ణయమైనది. ఇందులో ఏమికొనవచ్చునంటే, ఫాసిస్టుపక్ష ప్రతికూలురనుగా ఎంచి ముసోలినీ ఎవరిని శిక్షించాడో, వారినే ఫాసిస్టులని భావించి తిరిగి మిత్రరాజ్య సంఘం దండిస్తుందేమోనని మాభయం."

డర్బాన్‌లో భారతీయులు

పురపాలక సంఘ నిర్వహణం గొడవ

డర్బాన్, నవంబరు 11:—

డర్బాన్‌లోని భారతీయులకు పురపాలక సంఘం ఎన్నికలలో వోట్‌చేసే అధికారం ఇవ్వడం సబబనీ, అత్యధికంగా భారతీయులు నివసించే ప్రాంతంలో భారతీయసంఘం పురపాలన సాగించవచ్చునని నెటాల్ ప్రభుత్వాధికారి హీటన్ నికోల్స్ మంగళవారంనాడు ఒక ఉపన్యాసంలో చెప్పినాడు.

ఆ సూచన బాగానే వున్నదని 'నెటాల్ మెర్క్యూరీ' అభిప్రాయం.

యూరపియనులు అత్యధికంగా నివసించే ప్రదేశాలలోకి భారతీయులు చొరబడకుండా వుండడానికి నికోల్స్ సూచన తోడ్పడుతుందని దానిభావం.

వోటింగ్ అధికారంఇస్తే మంచిదేగాని, ప్రత్యేకంగా భారతీయభాగాలు, యూరపియనులభాగాలు అని నగరాన్ని విభజించడం ఉచితంగా లేదని భారతీయుల అభిప్రాయం.

వచ్చేవారం పోప్ ముఖ్యమైన బ్రాడ్‌కాస్టు చేస్తాడు

జ్యూరిక్, నవంబరు 10:—

వచ్చేవారం పోప్ ముఖ్యమైన బ్రాడ్‌కాస్టు చేస్తాడని స్విట్జర్లాండులోని కాథలిక్ వర్గాలవారికి తెలిసినది. పోప్‌నగరంపై బాంబులు పడకమునుపే ప్రపంచపరిస్థితి ననుగూర్చి సింహావలోకనం చేద్దామని పోప్ అనుకున్నాడట. వాటికన్ రేడియో నిమ్నస్వరగా మాట్లాడుతూ వుండటంవల్ల అది పనిచెయ్యకుండా వుండటానికి ఈ బాంబులే కారణ మనుకుంటున్నారు.

యుద్ధారంభంనుండి హతులు, క్షతగాత్రులు

అమెరికా ప్రభుత్వ ప్రకటన

వాషింగ్టన్, నవంబరు 11:—

యుద్ధం ఆరంభమైననాటినుండీ నేటివరకు 24712 మంది అమెరికనులు మరణించారనీ, 35187 మంది గాయపడినారనీ, అధికారరీత్యా ప్రకటించడమైనది.

బారిస్టరు పర్దివాలా విడుదలకు దరఖాస్తు

లాహోరు, నవంబరు 10:—

జయప్రకాశనారాయణగారికేసులో పని చెయ్యటానికి బొంబాయినుంచివచ్చి అరెస్టు చేయబడిన బొంబాయి బారిస్టరు పర్దివాలాగారిని విడుదల చేయించవలసిందిగ లాహోరు హైకోర్టు బార్ అసోసియేషను తరపు ప్రధాన న్యాయమూర్తి, న్యా॥ అబ్దుల్ రహ్మాన్ గార్లఎదుట నేడు లాహోరు హైకోర్టులో దరఖాస్తు చేయబడెను. న్యాయమూర్తులుప్రభుత్వానికి నోటీసు జారీచేశారు.

మంగళవారం కలకత్తాలో 71 చావులు

కలకత్తా, నవంబరు 10:—

నిన్న కలకత్తా ఆసుపత్రులలో 71 మంది క్షుధార్తులు మరణించారు. 123 క్రొత్తకేసులు చేర్చుకున్నారు. 92 మందిని బయటకు పంపారు.

యు-బోట్ విధ్వంసనం

చర్చిల్ రూజ్‌వెల్టుల ప్రకటన

లండన్, నవంబరు 10:—

జర్మనులు నూతన జలాంతర్గామి తంత్రాలను ప్రయోగిస్తున్నారని నేడు వెల్వడిన చర్చిల్, రూజ్‌వెల్టుల సంయుక్త వివేదిక ద్వారా తెలుస్తున్నది. అయితే దీనికి తగినట్లుగానే ప్రవర్తించి మిత్రబలాలు శత్రుజలాంతర్గాముల విధ్వంసనకు పూనుకుంటున్నవట.

మొత్తాన గత ఆరు మాసాలలో 150 జర్మను యు-బోట్లు నాశనం చేయబడినవి. ఆగస్టు, సెప్టెంబర్, అక్టోబర్ మాసాలలో మాత్రం దాదాపు 60 శత్రు జలాంతర్గాములు ధ్వంసం చేయబడినవి గత మూడు మాసాలలో యు-బోట్ పరిస్థితి ఆశాజనకంగా వున్నది. ముఖ్యంగా అక్టోబర్‌లో శత్రుజలాంతర్గాములకలన బహు కొద్దిమిత్రనౌకలు నష్టపడినవి.

నివేదికలో ఇంకా ఇలా వున్నది:

ఇటీవల నౌకలసంఖ్య హెచ్చినప్పటికీ శత్రుచర్యవలన ధ్వంసమైన వాణిజ్య నౌకల సంఖ్య అల్పం. అది కడపటి మూడు మాసాలలో జరిగిన నౌకానష్టంలో సగం నష్టమైన గత మూడు మాసాలలో జరగలేదు శత్రు జలాంతర్గాములతో యుద్ధం యథావిధిగా హోరాహోరీ సాగుతూనే వున్నది.

యుద్ధానంతరం జాతీయ సైనిక శిక్షణ

కామన్సు సభలో చర్చిల్ ప్రకటన

లండను, నవంబరు 10:—

యుద్ధానంతరం దేశంలో జాతీయసైనిక శిక్షణను ప్రవేశపెట్టడం జరుగుతుందని కామన్సుసభలో నేడు చర్చిలు ప్రధాని ప్రకటించాడు.

అమెరికాలో సంవత్సరానికి ఒకలక్ష విమానోత్పత్తి

న్యూయార్కు, నవంబరు 9:—

అమెరికాలో సంవత్సరానికి ఒక లక్ష విమానాలు ఉత్పత్తి అవుతున్నవని యుద్ధోత్పత్తిశాఖాధిపతి నేడు ప్రకటించాడు.

చక్కెరధర పెంచుట

ఢిల్లీ, నవంబరు 9:—

తయారయిన చక్కెరయొక్క ధర ఫాక్టరీలవద్ద విక్రయించేది ఇండియా ప్రభుత్వంవారు కంట్రోలుచేసి నిర్ణయించిరి. చెరకడల ధరను రాష్ట్రీయ ప్రభుత్వములు నిర్ణయించుచున్నారు. చక్కెర అందరికి అందుబాటు చేయుటకై ఇండియా ప్రభుత్వంవారు చక్కెరధర మణుకునకు 0-18-0 పెంచిరి. ఇందువలన రాష్ట్రప్రభుత్వముల చెరకుధర రయితులకు లాభకరంగా నుండునట్లు పెంచగలరని యెంచుచున్నారు. ఈ ధర పెంపకం నవంబరు 10 నుండి అమలు జరుగును. ఇది యిక ముందు తయారగు చక్కెరకు వర్తించునుగాని, యిదివరకు వర్తకుల వద్దనున్న సరకునకు వర్తింపదు. ఉన్న సరకు పై, ప్రాతధర క్రొత్తధరకున్న వ్యత్యాసం ఎక్సైజు సమ్మగ ప్రభుత్వంవారు విధింపవలచిరి. సరకు వర్తకులందరు వారందినములలోపుగా తమవద్దనున్న సరకు లెక్కలన్ని సెంట్రలు ఎక్సైజు కలక్టరుకిగాని, రాష్ట్రప్రభుత్వం వారికిగాని తెలిపి పన్ను అసెసుమెంటు పొంది, సరకు విడుదల చేయించుకొని తరువాతనే విక్రయించాలనియు, ఆ పన్ను డిశంబరు 1 నుండి మూడు వాయిదాలలో కట్టవచ్చుననియు ప్రభుత్వంవారు ఉత్తరువు జారీచేసిరి.

సేనానాయకె లండను ప్రయాణం

కొలంబో, నవంబరు 10:—

సింహళ స్టేటు కౌన్సిలు లీడరైన డి. ఎస్. సేనానాయకెగారు సిలన్ రాజ్యాంగ సంస్కరణల సందర్భమున లండను వెడతారని సిలన్ టైమ్సు రాజకీయవిలేఖరి వ్రాస్తున్నాడు.

బ్రిటిషుప్రభుత్వం ఈ మధ్యన గావించిన ప్రకటన ననుసరించి తమ వ్యాఖ్యానంతో సహా రాజ్యాంగంయొక్క ముసాయిదాను సింహళ మంత్రులు తయారు చేశారట.

ఇది పూర్తిగా తయారైన తరువాత దాన్ని భారతకార్యదర్శికి పంపి అవసరాన్ని బట్టి సేనానాయకే వెడతాడట. మంత్రివర్గంవారి ప్రయాణం విషయమై ఇదివరకే చర్చించుకున్నారట.

మైసూరులో కాంగ్రెసుకు అఖండవిజయం

మైసూరు, నవంబరు 9:—

మైసూరు పురపాలక సంఘానికి జరిగిన ఎన్నికలలో 24 స్థానాలనూడా కాంగ్రెసువారు కొట్టుకు వచ్చారు. 5 స్థానాల్లో పోటీ లేకుండా నెగ్గారు. మిగతా 19 స్థానాలు ఎన్నికల్లో నెగ్గారు. ప్రెసిడెంటును, మరి ఆరుగు సభ్యులను ప్రభుత్వమే నియమిస్తారు.

స్థానిక వార్తలు

కట్టెలవాడుక సంఖ్యలు తెలుసుకొనుట

మదరాసు, నవంబరు 11:—

మదరాసు కలెక్టరు టి. భాస్కరరావు నాయుడుగారు, కట్టెల రేషనింగు ప్రారంభించుటకు ముందు పరిశోధనార్థము నుంగంబాకండివిజనులో కట్టెలవాడుక వివరములు తెలుసుకొనుటకు యేర్పాటులు చేయుచున్నారు. 5 వ సర్కిలు అసిస్టెంటు రేషనింగు ఆఫీసరును ప్రత్యేకసిబ్బందియు 10 వ తేదీనుండి 18 వ తేదీ వరకు యింటింటికి పోయి సంఖ్యలు కనుగొందురు. గృహస్థులను తోడ్పడ కోరుచున్నారు.

ఉద్యోగులమార్పు

ఒ. ఆర్. నారాయణస్వామయ్యరు ఎగ్జిక్యుటివు ఇంజనీరు అనంతపురంనుండి కర్నూలు డివిజనుకి మార్చబడిరి. వారిస్థానే రా॥సా॥ యస్. నరసింహాచారుగారు నియమింపబడిరి.

గౌ॥ న్యా॥ కె. యస్. కృష్ణస్వామి అయ్యంగారు నవంబరు 22 నుండి డిశంబరు 18 వరకు సెలవొసంగబడిరి.

డా॥ చి. కృష్ణమూర్తిగారు మార్కాపురం నుండి ఏలూరు అసిస్టెంటు జిల్లా న్యాయమూర్తిగా మార్చబడిరి. డా॥ పి. ఉదయాచలరావుగారు అక్కడ నుండి మదరాసు ఎ. ఆర్. పి. కి మార్చబడిరి.

క్విసెనుసప్లయి

1944 జనవరినుండి మార్చివరకు మూడు నెలలకు మదరాసురాష్ట్రం ప్రజలకు సప్లయి చేయుటకు ఇండియాప్రభుత్వంవారు 6000 పౌనుల క్విసెను యిచ్చిరి. అందు 300 పౌనులు రిజర్వులోనుంచి, 5700 పౌను లీదిగు వరీతిని పంచుదురు. ప్రభుత్వేతరవైద్యశాలకు 118, ఎం. ఎస్. ఎం. రైల్వేకు 80, కాఫీతోటలు మున్నగువానికి 200, ఫాక్టరీలకు 40, పోస్టాఫీసులద్వారా విక్రయం 422, ప్రైవేటు డాక్టరులకు 1210, ప్రజలకు 3630 పౌనులు.

ప్రైవేటుడాక్టరులకు జిల్లాలకు వేరువేరు వంతులుగ విభజింపబడును. ప్రజలకని ప్రత్యేకించిన 3630 పౌనులను 4537 పౌనులుగ పెంచి 5 గ్రయినుల మాత్రలుగా చేసి అన్ని జిల్లాలకు పంచియివ్వబడును-అని ప్రభుత్వవారు ప్రకటించిరి.

ఢిల్లీకి జిన్నాగారి రాక

న్యూఢిల్లీ, నవంబరు 10:—

ముస్లింలీగు అధ్యక్షులు ఎం. ఏ. జిన్నాగారు నేటిరాత్రి బొంబాయినుంచి ఢిల్లీ విజయంచేశారు. స్టేషనువద్ద గొప్ప స్వాగతం యివ్వబడింది.

టెక్సుటైల్ కమిషనరు ప్రకటన

బొంబాయి, నవంబరు 11:—

బొంబాయి టెక్సుటైల్ కమిషనరు ఈ క్రిందిప్రకటన గావించాడు:— చెన్నరాష్ట్రంలో బట్టలకు రంగులు వేసేవారు "టెక్సుమార్కు"ల కోసం జిల్లామేజస్ట్రేటు ద్వారా గాక జిల్లాటెక్సుటైల్ కంట్రోల్ ఆఫీసర్ల ద్వారా దరఖాస్తులను పంపవలెను.

నిమ్నజాతుల ఫెడరేషను

న్యూఢిల్లీ, నవంబరు 9:—

రా. బ. ఎన్. శివరాజ్ ఎం. ఎల్. ఎ గారి అధ్యక్షతను అ. భా. నిమ్నజాతుల ఫెడరేషను కార్యసంఘంవారు సమావేశమై బెంగాల్ క్షామస్థితికి ఆందోళనను వెలిబుచ్చుతూ, భారతప్రభుత్వం ఆహారస్థితిని పూర్తిగా కంట్రోలులోకి తేవలెనన్నారు భారతప్రభుత్వం కాంగ్రెసు గాంధీగారల నిమ్నజాతులఎడ చూపిన వైఖరి తెలుపుచూ ఒక పుస్తకమును ప్రచురించ తీర్మానించారు. అంబేద్కర్ గారి నేతను ప్రశంసిస్తూ ఇంకో తీర్మానం చేశాడు.

అనకాపల్లి

నవంబరు 7:— స్థానిక వర్తక ప్రముఖులు శ్రీ కోరుకొండ లింగమూర్తిశ్రేష్ఠిగారి కుమార్లు శ్రీ సుబ్బరాజుగారు బి. యస్. సి. ఆనర్సు; యం. బి. బి. యస్. నేడు నూతనముగా చికిత్సాలయము ప్రారంభించినసందర్భమున పురజనులకు అల్పాహారవిందు గావించిరి.

కీ॥ శే॥ కాశీనాథుని నాగేశ్వరరావుగారు

జీవిత చాత్పర్య విశేషార్థ వివరణ సారాంశ సహితముగా రచియించిన

శ్రీమద్భగవద్గీత

(తృతీయ ముద్రణము)

కద్దరుబైండు వెల రూ. 2-0-0. ప్యాకింగు పోస్టేజితోసహా రు 2-8-0 పంపిన కాపీని అన్ రిజిస్టర్డు ద్వారా పంపబడును. వి. పి. ద్వారా పంపబడవు.

వలయువారు:

ఆంధ్ర గ్రంథమాల,

పోస్టు బాక్సు నెం. 212, మద్రాస్.



"ఖచ్చితమే" ముఖ్యమైనది

విలుకాని గురి రేగుపండు. గురి తప్పితే కొడుకు ప్రాణాపాయం. లాగుతాడువిల్లు, అంబువదులుతాడు. రేగుపండు పడుతుంది... ఏడుశతాబ్దాలచరిత్రం స్విట్జర్లాండులో యీ సంఘటనం జరిగింది. కాని ప్రపంచమందలి యువకులలోకంలో యీ విలియంటెల్ కథ చెప్పినప్పుడు చలించనివా రెవరు? ఇట్లాంటి సమయంలోనే గురి "ఖచ్చితంగా"వుండటం ముఖ్యం. నేడు ఆ టెల్ యొక్క దేశీయులు యింకా ఎక్కువ ఖచ్చితంగా వుండవలసిన ఆవశ్యాన్ని ఎదుర్కొన్నారు. వెంట్రుక వాసికన్న తక్కువగా వుండే ఖచ్చితం. ఫేవర్-లూబా ఫ్యాక్టరీలలో అద్భుతమైన యీ పద్ధతులపైనే గడియారాలు తయారు చేయబడుచున్నవి. ఏలనన, గడియారాలు తయారు చేసేటప్పుడు — వాటిని ధరించేటప్పటివలె "ఖచ్చితమే" ముఖ్యమైనది.

ఫేవర్‌లూబా అండ్ కంపెనీ లిమిటెడ్, బాంబే & కలకత్తా.

FAVRE-LEUBA

పేజీలు 1168 వస్తుగుణప్రకాశిక వెల 5-0-0

ఆయుర్వేదభూషణ, పీటూరి వాసుదేవశాస్త్రి రచితము. సంస్కృత, ఆంధ్ర, ఆంగ్లములలో మూలికల పేర్లును, తెనుగువచనమున వాటి ఉత్పత్తిస్వరూపములు, రసవీర్యవిపాకములు, గుణగతులు, గొప్పఔషధయోగములు సవీనవైద్యకమతము ననుసరించి గుణములు అభివర్ణింపబడినవి. రు 5-0-0 మనియార్డరు పంపి దగ్గర రైలుస్టేషన్ పేరు తెలుపునెడల చార్జీలు మేమే భరించి పుస్తకము పంపుదుము. సరస్వతీ పవర్ ప్రెస్, రాజమండ్రి అని వ్రాసినది.

లే — యా — కు — క — థ — 4.



లేయాకును చుట్టు యంత్రము లోనికి పంపుట.

తోటలనుంచి వీడ్కోలు

క్రొత్తగా కోసిన ఆకులు తోటలను వదిలిన పిమ్మట ఎస్టేటు ఫ్యాక్టరీలో అనేక మార్పులకు లోనగును.

వీనిలో మొదటిది తడియార్చి వాడ్పుట; ఇందుకొఱకు ఆకులను, తడి ఏ మాత్రము లేని వాతావరణము గల చెన్నని అరలలో సమముగా పరచెదరు.

పచ్చి ఆకులు తన మాత్రము వాడిన పిమ్మట, వానిని చుట్టు యంత్రములలో పెట్టుటవలన నవి చుట్టుకొని వాని లోని రస కణములు విచ్చుకొనును.

అటు పిమ్మట పులియుట జరుగును.

త్వరలోనే ఈ యాకులు, మీరు తలచు తేనీరు చేయుటకు వాడు విరుపైన, సువాసనగల, నల్లని లేయాకుగా మార్పుజెందును.

బ్రూక్ బాండ్

రక్త—దోషాంతక

రక్తశుద్ధికి, చర్మవ్యాధులకు, జీర్ణించిన మేహము, గనేరియావ్యాధులకు అమోఘంగా పనిచేస్తుంది.

6 ఔ॥ ప్యాకెట్టు రూ. 1—4—0

16 ఔ॥ ,, ,, 3—0—0

DECCAN AYURVEDASHRAM PHARMACY LTD.

డెక్కన్ ఆయుర్వేదాశ్రమ ఫార్మసీ లిమిటెడ్

సుల్తాన్‌బజారు, హైదరాబాదు (డక్కన్).

బ్రాంచి: ముకరంజాహిరోడు, వరంగల్.

గుట్టుమార్కు

అహ్మదాంజనము

బాధపడుచున్న మానవకోటికి అమూల్యదాయకమైనది

అహ్మదాంజన్ డిపో, బెంగుళూరు సిటి.

Edited Printed & Published by S. Sambhu Prasad, at the Andhra Patrika Press, No. 7, Thambu Chetty Street, G. T. Madras.